తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 22 సెప్టెంబర్ 2024 | పేజీలు : 20





# పార్టీ బాట పట్టనున్న మంత్రులు

## పీసీసీ చీఫ్ నిర్ణయం వెనుక పెద్ద ప్లాన్

**హైదరాబాద్**

ప్రజా ప్రభుత్వంగా చాటుకుంటున్న రేవంత్‌రెడ్డి సర్కార్? ఇప్పుడు పార్టీ బాట పట్టనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా పార్టీ కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను తెలుసుకోవాలని నిర్ణయించిన పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్?. ముఖ్యమంత్రి, మంత్రులంతా గాంధీభవన్‌కు రావాలని తాజాగా ప్రతిపాదించారు. ప్రభుత్వమంటే సచివాలయం, అసెంబ్లీ.. ముఖ్యమంత్రి, మంత్రులే కాదని ప్రభుత్వంలో పార్టీ కూడా ఓ భాగమని చెప్పాలనుకున్న పీసీసీ చీఫ్.. నెలకొకసారైనా సీఎం రేవంత్‌రెడ్డి గాంధీభవన్‌లో అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.. అదేవిధంగా మంత్రులు కూడా వారానికి రెండుసార్లు పార్టీ క్యాడర్ కష్టనష్టాలు తెలుసుకునే విధంగా గాంధీభవన్‌కు రావాలని సూచించారు. పీసీసీ చీఫ్ ప్రతిపాదనకు సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ఇకపై మంత్రులు వారం వారం గాంధీభవన్‌లో ప్రత్యక్షం కావడం తప్పనిసరిగా మారింది. వాస్తవానికి ప్రజా ప్రభుత్వంగా తొలి నుంచి చెబుతున్న రేవంత్‌రెడ్డి సర్కార్.. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ప్రజా భవన్‌లో ప్రజాదర్బార్‌కు శ్రీకారం చుట్టింది. తొలుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క వంటి వారు కొద్దిరోజులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమ బాధ్యతలను ఆ తర్వాత ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డికి అప్పగించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుండగా, మంత్రులను ఇన్‌వాల్వ్ చేస్తూ? వారిని గాంధీభవన్ రప్పించే ప్లాన్ చేశారు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్. కొద్ది రోజుల క్రితం వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నా? ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదు. కానీ, పార్టీలో తన మార్క్ చాటుకోవాలనే ప్రయత్నంతో మహేశ్‌కుమార్ గౌడ్ కొత్త స్కీమ్‌కు తెరతీశారా? అన్న చర్చ జరుగుతోంది. పార్టీ - మిగతా 2లో

# సీఎం రేవంత్ భారీ కుంభకోణం

- రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల భారీ కుంభకోణాన్ని బయటపెట్టిన కేటీఆర్
- ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవి పోతుంది
- ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారని ఆరోపణలు
- ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి..

**హైదరాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ స్కాం రూ. 8,888 కోట్లు ఉంటుందని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవి పోతుందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని - మిగతా 3లో



## ఆదివాసీల ఆరోగ్య కష్టాలు అంతా కాదు

**రవాణా సౌకర్యాలు కరువు ఆర్థిక ఇబ్బందులు**

**మృతి చెందినా హాస్పటల్ నుండి ఇంటికి చేరడం గగనమే**

**ఇల్లందు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని అడవి రామవరం గ్రామం. గ్రామానికి చెందిన మడకం ఉంగయ్య అనారోగ్యంతో ఉండడంతో భార్య బైక్ పై ఆళ్ల పెళ్లి తీసుకొని వచ్చిన ది. అక్కడినుండి కొత్తగూడెం వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా తీసుకెళ్లారు, అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉంది వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి రిఫర్ చేశారు. చతిస్గఢ్ నుండి వలస వచ్చి అడవి రామవరం లో జీవిస్తున్న కుటుంబానికి తెలుగు మాట్లాడడం రాకపోవడం వరంగల్ పరిసరాలు తెలియకపోవడంతో ఉంగయ్య భార్య దిక్కుతో చని స్థితిలో ఉండి ఏడుస్తుండడంతో స్థానిక వ్యక్తి గమనించి విషయం తెలుసుకున్నాడు. వరంగల్ వెళ్లను ఇంటికి తీసుకెళ్లాను అనడంతో ఆ వ్యక్తి ఆటో మాట్లాడి అడివి రామవరం తీసుకెళ్తున్నారు, మార్గమధ్యంలోని అటవీ ప్రాంతంలో ఉంగయ్య మృతి చెందాడు. ఆటో వ్యక్తి అడవి రామవరం తీసుకెళ్లా నని మర్కోడు గ్రామంలో దించి వెళ్ళాడు. దిక్కు తోచని స్థితిలో మర్కోడు గ్రామంలోని గ్రామపంచాయతీ ముందు సిమెంటు గద్దెపై పడుకోబెట్టి ఏడుస్తుండడంతో స్థానికులు గమనించి పోలీసులకి సమాచారం అందించారు. స్పందించిన స్థానిక ఎస్సై గ్రామపంచాయతీ ట్రాక్టర్లు ద్వారా అడవి రామవరం చేర్చారు. గిరిజన ప్రాంతాలు వైద్య సదుపాయాలు రవాణా మార్గాలు లేక ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారు

## పార్టీ బాట పట్టనున్న మంత్రులు

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో మంత్రులు అందుబాటులో ఉండాలని పీసీసీ చీఫ్ నిర్ణయించడంతో సీఎం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటున్నారు. ప్రజాభవన్‌లో మంగళ, శుక్రవారాలు జరుగుతుండగా.. గాంధీభవన్‌లో బుధ, శుక్రవారాల్లో మంత్రులు అందుబాటులో ఉండేలా నిర్ణయించినట్లు చెబుతున్నారు. దీంతో మంత్రులకు విడతల వారీగా గాంధీభవన్ డ్యూటీ వేస్తారని చెబుతున్నారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక పెద్ద ప్లానే ఉందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పదేళ్ల అధికారంలో కొనసాగాలంటే కార్యకర్తలను ప్రోత్సహించాల్సి వుందన్న ఆలోచనే ఈ కార్యక్రమానికి ప్రేరణగా చెబుతున్నారు. ఇదే సమయంలో పక్క రాష్ట్రంలో ప్రతి రోజూ ప్రజల నుంచి మంత్రులు ఫిర్యాదులు స్వీకరిస్తుండటం కూడా కాంగ్రెస్ అధ్యక్షుడిని ఆకర్షించిందని అంటున్నారు.మరోవైపు రాష్ట్రంలో ఎంఐఎం వంటి చిన్న పార్టీలు సైతం తమ ఎమ్మెల్యేలను పార్టీ కార్యాలయంలో కూర్చోబెట్టి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని? అందువల్లే ఎంఐఎం పార్టీ పాతబస్తీలో పాతుకుపోయిందని ప్రచారం ఉంది. ఇవన్నీ గమనించే రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి రావాల్సిందిగా పీసీసీ చీఫ్ ప్రతిపాదించారంటున్నారు. ఇక సీఎం కూడా ఓకే చెప్పడంతో వచ్చే వారమే ఈ కార్యక్రమం మొదలయ్యే అవకాశం ఉందంటున్నారు.ఇతర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నా? కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అసలే కాంగ్రెస్‌లో నేతల తాకిడి ఎక్కువ? వారి కోరికలకు అడ్డూ అదుపు ఉండే పరిస్థితి లేదంటున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రులను పార్టీ కార్యాలయానికి రప్పించడం ద్వారా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీలకు దీటుగా తయారు చేయాలనే ప్లాన్ కనిపిస్తున్నా? సీనియర్ నేతల తాకిడి ఎక్కువగా ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఈ కార్యక్రమం సవాల్‌గానే చెబుతున్నారు. మరి ఈ సవాల్‌ను ఆ పార్టీ యంత్రాంగం ఎలా అధిగమిస్తుందనేది చూడాల్సివుంటుంది. మొత్తానికి నయా పీసీసీ చీఫ్ స్ట్రాటజీ ఏ మేరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# సీఎం రేవంత్ భారీ కుంభకోణం

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు.

పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు.

ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కోనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన




కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు.

బావమరిది కళ్లల్లో సంతోషం కోసం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. తన ఇంట్లో లంకె బిందెలు నింపుకోవడం కోసం అక్రమ టెండర్లకు ముఖ్యమంత్రి తెరలేపారని తెలిపారు. రేవంత్ రెడ్డి అమృత్ టెండర్లలో పిలిచిన 8,888 కోట్ల రూపాయల టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు.కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. సృజన్ రెడ్డి కంపెనీకి ఉన్న లాభం కేవలం రెండు కోట్లే కానీ.. వెయ్యికోట్ల పనులు చేస్తుందని అంటున్నారని తెలిపారు. పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐ.హెచ్.పీ కంపెనీ కేవలం 200 కోట్ల పనులు చేస్తుందంటున్నారని అన్నారు.

బావమరిది కంపెనీకి 1,100 కోట్ల పనులు ఇచ్చి జీవోలను వెబ్‌సైట్‌లో ఎందుకు పెట్టడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు కోట్ల కంపెనీకి వెయ్యి కోట్ల టెండర్ అప్పజెప్పి ఈ విషయాన్ని ఎందుకు రేవంత్ రెడ్డి దాస్తున్నారో చెప్పాలన్నారు. ఇందులో ముఖ్యమంత్రి ఒత్తిడి మేరకే ఈ టెండర్ల గోల్‌మాల్ జరిగిందని విమర్శించారు. ఈ రాష్ట్రంలో బయటకు సమాచారం రాని అక్రమాలు ఎన్నో ఉన్నాయని ఆరోపించారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాలన్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఈ విషయంలో స్పందించకపోతే మీ కుమ్మక్కు రాజకీయాలు అర్థమవుతాయని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తనకు నచ్చిన విచారణ సంస్థతో ఈ అంశంలో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్యలో ప్రేమకథ నడుస్తుందని.. అందుకే బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌లు ముఖ్యమంత్రి శుద్ధపూస అంటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం





**– సీడీపీఓ సరిత**

**జగదేవపూర్, సెప్టెంబర్21(ప్రజాజ్యోతి)**

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సీడీపీఓ సరిత పేర్కొన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం తిగుల్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వివరించారు. చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకుంటే తల్లులు , పిల్లలు పుష్టిగా ఉంటారని తెలిపారు. ఏ కాలంలో పండే ఆ పండ్లను తీసుకోవాలని, సీతాఫలం, జామ, అల్లనేరేడి తదితర పండ్లను తీసుకోవాలని సూచించారు. అలాగే పప్పుదినుసులు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది లని చెప్పారు. చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల షుగర్ వ్యాధి, బిపిలాంటి వ్యాధులు దూరిచేరవని చెప్పారు. మహిళలు మారాలని, తమకున్న భూమిలో కొంతభాగంలో చిరుధాన్యాలు, ఆకుకూరలను పండించుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, ఆరు బయట ఆహారాన్ని మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు రజిత, సునీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ, ఉపాధ్యాయులు నాగరాజు, కిరణ్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు రుక్మిణి, కళ, కవిత, సరిత, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీలు, పదోన్నతుల అప్పీల్స్ ను పరిష్కరించాలి టిపిటిఎఫ్

**ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక :**

టిపిటిఎఫ్ కొండపాక మండల శాఖ అధ్యక్షులుగా దుబ్బా రాములు, ప్రధాన కార్యదర్శిగా సౌధం కనకయ్య, జిల్లా కౌన్సిలర్ గా కే రామస్వామి, యాదగిరి యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య తెలిపారు. శనివారం టిపిటిఎఫ్ కొండపాక మండల శాఖ ఎన్నికల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసి 80 రోజులు గడుస్తున్నా అప్పీల్స్ ను పరిష్కరించకపోవడంపై టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య నిరసన వ్యక్తం చేశారు. వెబ్ కౌన్సెలింగ్ పద్దతిలో ప్రక్రియ పారదర్శకంగా జరిగినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలు, అధికారుల తప్పిదాలు, సమయాభావం, అవగాహనా లోపం వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ అప్పీల్స్ కు వారం రోజులు గడువు ఇచ్చింది. ఆమేరకు కొందరు ఎస్జిటి ఉపాధ్యాయులను రిలీవ్ చేయకపోవడం శోచనీయమన్నారు. బదిలీ అయిన ఎస్ జి టి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు. ఎస్జిటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలనీ, పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి ఎస్జిటి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలన్నారు. బదిలీలు, పదోన్నతుల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజయేందర్ రెడ్డి, ఎన్నికల అధికారిగా జానకి రాములు, పరిశీలకులుగా ఆర్ మల్లేశం వ్యవహరించారు.



# గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేసిన బీసీ జిల్లా అధ్యక్షులు

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక / కుకునూరు పల్లి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య తెలిపారు. శనివారం లకుడారం గ్రామపంచాయతీ ఆవరణలో లబ్దిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, అలాగే అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు. ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, ఇప్పుడు ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా సబ్సిడీ గ్యాస్ 500 రూపాయలకే అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డికి తెలంగాణ పేదల ప్రక్షాళన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిర్విరామ కృషి విజయానికి మూలం విఠల్ నాయక్




**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైతేనే అన్నీ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను సులభంగా అర్థం చేసుకోగలరని, పాఠశాలలో చెప్పినా అంశాలను ఇంటి వద్ద అభ్యసన చేస్తే విజయం సాధిస్తారని కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.విఠల్ నాయక్ తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇంటి వద్ద పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఇంటివద్ద పిల్లలు చదువుకోవడానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించి ప్రోత్సహించాలని సూచించారు. క్రమశిక్షణ, సమయ పాలన, పెద్దల పట్ల వినయ విధేయతలు ప్రతి విద్యార్థికి ఉండాల్సిన ముఖ్య లక్షణాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు యాదలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... జీవితంలో చదువు విలువ చాలా గొప్పదని, పిల్లలు ఉన్నత స్థానంలో ఉండాలంటే వారి విద్యాభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాల మల్లయ్య, సత్యలక్ష్మి, రాకేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని

**–మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి**

**తొగుట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**



శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రారంభిస్తున్న సమయంలో మాజీ సీఎం కేసీఆర్ గ్రామాన్ని పునర్ నిర్మాణం చేయలేదని ఆరోపించ దం సమంజసం కాదన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వడానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి సాధ్యం కాలేదన్నారు. గతంలో టీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న నాయకు అన్ని విధాల లబ్ది పొంది రూ. 100 కు, రూ. 200కు జనాన్ని పోగు చేసి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావును చెరుకు శ్రీనివాస్ రెడ్డి విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించడం శ్రీనివాస్ రెడ్డికి తగదన్నారు. బాతు రుములలోకి నీరు వస్తుందని విమర్శిస్తున్నా మీరు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వున్నారు కదా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, గ్రామాన్ని మార్చే పని మీరు చేయొచ్చు కదా ఇఇఅన్నారు.

# విద్యార్థులను క్రమశిక్షణ మార్గంలో నడిపించాలి

-ఆకునూరు హెచ్ఎం అయోధ్య



చేర్యాల ప్రజాజ్యోతి :

విద్యార్థులను క్రమశిక్షణ మార్గంలో నడిపించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మేడిచెల్మి అయోధ్య తెలిపారు. శనివారం పాఠశాల హాల్ లో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సన్మార్గంలో నడిపించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూడాలని డెంగ్యూ, మలేరియా ప్రబలకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటూ డాక్టర్ ను సంప్రదించాలని కోరారు. శుభ్రమైన నీరు త్రాగడం, చేతులు శుభ్రపరచుకోవడం తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పిల్లల చదువు కోసం ఇంటి వద్ద అభ్యసన స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్న ఉద్దేశంతో విద్యార్థులతో చిత్రలేఖనం పుస్తక పఠన ప్రదర్శన, కథలు చెప్పడం వంటి అనేక కార్యక్రమాలు చేపిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోర్ల రాజేశ్వరి, ఏపీపీసీ మెంబర్ అందె అశోక్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, సమ్మయ్య, నరేష్, రాజయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, పర్శరాములు, నర్సింహులు, రాజయ్య, రమేష్, శ్రీనివాస్, సరిత, కవిత, కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూమిని కాపాడండి



జగదేవపూర్, సెప్టెంబర్21(ప్రజాజ్యోతి)

జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో తిరుమలాయ దేవాలయ భూములను కాపాడాలని కోరుతూ శనివారం గ్రామానికి చెందిన హనుమాన్ ట్రస్ట్ సభ్యులు గజ్వేల్ ఆర్డీఓ బన్సిలాల్, జగదేవపూర్ తహశీల్దారు కృష్ణ మోహన్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో 266, 267 సర్వే నంబర్లలో ఉన్న 15 ఎకరాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దరణిలో దేవాలయ భూమిని నమోదు చేయాలని ఆర్డీఓకు విన్నవించారు. అధికారులు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు సుధాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి, నర్సమ్మ, నర్సింలు, రాంరెడ్డి, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి వైద్యుడు ఆంజనేయులు పై విచారణ

-విచారణకు ఆదేశించిన జిల్లా వైద్యాధికారి

-అందుబాటులో లేనని ఆర్ఎంపి వైద్యుని సమాధానం

-పూర్తిస్థాయి విచారణతో నివేదిక సమర్పిస్తామన్న మండల వైద్యాధికారి

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

ఓ మహిళకు ఇంజక్షన్లు చేసి ఆమె ప్రాణాపాయ పరిస్థితికి కారణమైన ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు పై వైద్యశాఖ అధికారులు శనివారం విచారణకు ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి ఆనంద్ ఆదేశాల మేరకు కొండపాక మండల వైద్యాధికారి శ్రీధర్ తన సిబ్బందితో కలిసి దుద్దెడలో ఆర్ఎంపి వైద్యుడు ఆంజనేయులు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చారు. అయితే సదరు వైద్యుడు నిర్వహిస్తున్న దవాఖానకు తాళం వేసి ఉండడంతో వైద్యాధికారి శ్రీధర్ అతనికి ఫోన్ చేసి విచారణకు రమ్మనగా తాను అందుబాటులో లేనని, దుద్దెడలో తను నిర్వహిస్తున్న దవాఖాన వద్దకు రానని, కొండపాకలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తానని ఆంజనేయులు సమాధానం ఇచ్చాడనీ తెలిపారు. సంఘటన జరిగిన చోటనే విచారణ నిర్వహిస్తామని విచారణకు రావాల్సిందిగా ఆదేశించారు. బాధిత మహిళకు చేసిన చికిత్స, ఇచ్చిన మందుల వివరాలను తెలుసుకున్నారు. అనుమతులు



లేకుండా ఆర్.ఎం పి ఆంజనేయులు దవాఖాన పక్కన నిర్వహిస్తున్న డయాగ్నోస్టిక్ కేంద్రానికి సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో హైదరాబాదులోని యశోద దవాఖానాలో చికిత్స పొందుతున్న మహిళ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి జరిగిన సంఘటన గురించి విచారణ జరిపారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో జిల్లా వైద్య శాఖ అధికారులకు నివేదిక సమర్పిస్తామని మండల వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

# సారు మా సమస్యలను పరిష్కరించండి





-మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం

-శిథిలావస్థకుజ చేరిన గుదూ కింద నిద్రిస్తున్నం

-కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నాం

-ఏంజేపీ గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

-విద్యార్థుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తా

-విద్యలో మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిలి

రాయపోల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి

దౌల్తాబాద్ మండలం లింగరాజు పల్లి ఎంజెపి పాఠశాల ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం దౌల్తాబాద్ మండలంలోని లింగరాజు పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల కళాశాల ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు వారి కష్టాలను బక్కి వెంకటయ్యకు వివరించారు. గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేకపోవడంతో తాము నిత్యం అనేక ఇబ్బందులు ఉండి చదువుకుంటున్నామని. కనీసం తాము నిద్రిస్తున్న భవనాలు కూడా ఎప్పుడూ కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొందని. చీకటి పడితే తమకు దోమలతో ఇబ్బందిగా ఉందని తమ సమస్యలను ఎవరికి చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకువచ్చారు. తమకు ఆటపాటలు కరువైపోయాయని. కనీసం సాయంత్రం పూట చదువుకోడానికి లైబ్రరీ కూడా లేదని వారు ఆయనకు విన్నవించారు. విద్యుత్ సమస్య వల్ల తాము గంటల తరబడి అంధాకారంలో ఉంటున్నామని వారి బాధను వెలిబుచ్చారు. డైనింగ్ హాల్ కూడా హెచ్చులు ఊడిపోయి ఎప్పుడూ కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముందుగా గురుకుల పాఠశాల సిబ్బంది ఆధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. అందులో సిసి రోడ్లు. డైనింగ్ హాల్ నూతన భవనం. విద్యార్థులకు నివసించే ప్రత్యేక భవనం నిర్మించాలని. ప్రస్తుతం విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని తదితర సమస్యలను వారితో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ లింగరాజు పల్లి ఎం జె పి గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు. వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు తాము కట్టుబడి ఉన్నామని. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వప్న ను ఆదేశిస్తూ తక్షణమే డైనింగ్ హాల్. విద్యార్థులు నివసించే వసతి గృహం. సిసి రోడ్లు. కళాశాల నూతన భవనం తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పూర్తి నివేదికను తనకు అందిస్తే వెంటనే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని బక్కి వెంకటయ్య హామీ ఇచ్చారు. గత 35 సంవత్సరాల క్రితం తెలంగాణలోని లింగరాజు పల్లి గురుకుల పాఠశాల నాలుగో స్థానంలో ఉండేదని ఆయన గుర్తు చేశారు. అంత చరిత్ర కలిగిన గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన స్వయంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ విద్య. మౌలిక సదుపాయాలు. క్రీడా. లైబ్రరీ తదితర అంశాలు ఆయన దృష్టికి తెగ వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్ దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్ తాజా మాజీ వైస్ ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బందర్ దేవేందర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూజిత వెంకటరెడ్డి గుడిపల్లి సర్పంచ్ శివకుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనకరాజు దప్పు శివరాజ్ సింహాచలం ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మాజిపేట్ గ్రామస్తులకు ముత్యాల తలంబ్రాల పంపిణీ





**- భద్రాచలంకు గోటి తలంబ్రాలను అందించిన ఘనత వీరిదే**

**- రామకోటి రామరాజు కృషి అమోఘమని గ్రామస్తుల సన్మానం**

**- కల్యాణ తలంబ్రాలు కళ్లారా చూసే భాగ్యం కలగడం మా గ్రామస్తుల అదృష్టం**

**రాయపోల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న సేవకు గాను 100కిలోల ముత్యాల తలంబ్రాలను భద్రాచల దేవస్థానం అందించింది. వీటిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది భక్తులే లక్ష్యంగా పంపిణి చేస్తున్నారు. శనివారం నాడు దుబ్బాక మండలం ధర్మాజిపేట్ గ్రామస్తులకు ఋషి విద్యాలయం వద్ద ముత్యాల తలంబ్రాల విశిష్టత తెలియజేసి భక్తులకు అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి గ్రామస్తులందరు కూడ పెద్ద ఎత్తుల రామనామాన్ని స్మరిస్తూ గోటితో ఒడ్లను ఓలిచి భద్రాచల కల్యాణనికి అందించారు. వారి రామభక్తి అమోఘం అన్నారు. అందుకే తిరిగి వారికీ కల్యాణ ముత్యాల తలంబ్రాలు అందిస్తునన్నారు. ఈ సందర్భంగా తలంబ్రాలు అందుకున్న భక్తులు మాట్లాడుతూ రామకోటి రామరాజు కృషి, పట్టుదల వల్ల మా గ్రామానికి మొదటి సారిగా ముత్యాల తలంబ్రాలు రావడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజును కృషి, పట్టుదలకు గాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఋషి విద్యాలయ ఋషి విద్యాలయం కరస్పండెంట్ కారంపురి రవి పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన



**-జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపోల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

విద్యార్థులు చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణ తప్పనిసరి అవసరమని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మల్లేశం పల్లి ప్రాథమిక పాఠశాల, ఇందుప్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం శేరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలంటే క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి అవసరమన్నారు. నిత్యం ఇంటి దగ్గర విద్యార్థుల ప్రవర్తన, చదువుపై తల్లిదండ్రులు గమనించాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చూడడంతో పాటు సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, చదవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరుకావడానికి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థుల చురుకుదనాన్ని పాఠశాల ప్రగతిని ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు రవి,శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇంటింటికి వర్తింపు

**తొగుట సెప్టెంబర్21 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిగా ప్రజలకు చేరడం జరుగుతుందని చందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆత్మకూరి రాజు ప్రజా పాలనలో మా వంతు పాత్ర నిర్వహిస్తున్నాం అన్నారు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఉచిత కరెంటు పథకం మహిళలకు సబ్సిడీ పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ రుణమాఫీ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందా సత్తయ్య. చందనైని యాదయ్య. ఎనుముల స్వామి.బి విజయ్ కాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# క్రీడ పోటీల్లో సత్తా చాటిన వెంకట్రావుపేట్ విద్యార్థులు



**తొగుట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ):**

ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా తొగుట మండల స్థాయి క్రీడాపోటీలు తేది 19/09/2024 నుండి 20/09/2024 వరకు రెండు రోజులు వాలీబాల్ కబడ్డీ ఖోఖో బాలురకు మరియు బాలికలకు మండలంలోని తొగుట గ్రామంలో నిర్వహించడం జరిగింది ఇట్టి మండల క్రేడాపోటీల్లో మండలంలోని తొగుట. వెంకట్రావుపేట గుడికందుల ఎల్లారెడ్డిపేట కానుగల్ మరియు మండలంలోని కేజీబీవీ టీ ఏస్ డబ్లు ఆర్ ఏస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్రీడాపోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపేట విద్యార్థులు పాల్గొని వివిధ క్రీదాపోటీల్లో గెలుపొందడం జరిగింది కబడ్డీ సీనియర్ బాయ్స్ మొదటి స్థానం కబడ్డీ జూనియర్ బాయ్స్ మొదటి స్థానం వాలీబాల్ జూనియర్ బాయ్స్ మొదటి స్థానం కబడ్డీ జూనియర్ గర్ల్స్ ద్వితీయ స్థానం పొందడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నహిమ కౌసర్ , వ్యాయామ ఉపాద్యాయుడు శ్రీ కనకయ్య మరియు ఉపాధ్యాయబృందం గెలిపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి

**-జిల్లా బిజెపి రిటైర్డ్ ఆర్మీ సెల్ కన్వీనర్ నీల చంద్రం**

**రాయపోల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**



కనిపించిన అమ్మానాన్నకి పుట్టి పెరిగిన ప్రాంతానికి దూరంగా ఉన్నటువంటి దేశ సరిహద్దు రక్షణలో ఉన్నటువంటి మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని సిద్దిపేట జిల్లా బిజెపి ఆర్మీ సెల్ కన్వీనర్ నీల చంద్రం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం మాజీ సైనికులకి ఎలాంటి కొత్త సంక్షేమ పథకాలు తీసుక రాకపోగా ఉన్న పథకాలలో కోత విధించడం విచారకరమని నీల చంద్రం పేర్కొన్నారు. గత ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ అయినా మాజీ సైనికుల గురించి ఆలోచించి వారి సంక్షేమానికి పాటుపడాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈటివలే ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం ఎలాగైతే మాజీ సైనికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పరిచిందో అలాగే తెలంగాణలో కూడా ఏర్పరచాలని, మాజీ సైనికుల రిజర్వేషన్ కోట ఐదు శాతానికి పెంచాలని మాజీ రిటైర్డ్ జవాన్ నీల చంద్రం డిమాండ్ చేశారు

# కౌడిపల్లిలో కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి




**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21 :**
మండల కేంద్రమైన కౌడిపల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిష్కె నర్సింలు ఆధ్వర్యంలో సంఘం నాయకులు కౌడిపల్లి లోని పద్మశాలి సంఘం స్థలం షెడ్డు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీనీ ఆదర్శంగా తీసుకుని అతని అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా యువత ఉపాధ్యక్షులు సంభారపు తిరుమలేష్, నాయకులు పద్మ దుర్గయ్య, సగ్గెం భీమేశ్వర్, మంత్రి కృష్ణ, పోల పురుషోత్తం, పోల నవీన్, పోల మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీల వితరణ



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**
పెద్ద శంకరంపేట మండలం పరిధిలోని ఉత్తులూర్ గ్రామంలో గల మూడు అంగన్వాడీ కేంద్రాలకు 30 కుర్చీలను గ్రామానికి చెందిన శివానంద్ తేజస్విని దంపతులు సూపర్వైజర్ పుష్పలత సమక్షంలో అంగన్వాడీ కేంద్రాలకు అందించారు.. సూపర్వైజర్ పుష్పలత మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.. పిల్లల అవసరాలను గుర్తించి వాళ్లకు సరిపడా కుర్చీలను అందించిన శివానంద్ తేజస్విని దంపతులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ గ్రామస్తులు టి వెంకట్.. అశోక్.. ప్రతాప్ గౌడ్.. గోపాల్ గౌడ్ బేతయ్య.. అంగన్వాడీ టీచర్లు టి సుజాత.. పి స్వరూప.. ఇ సుజన తల్లిదండ్రులు పాల్గొన్నారు....

# క్రీడలతో పాటు విద్యలో రాణించాలి





**-క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం**

**-జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపోల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**
పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని జీవితంలో వివిధ రంగాలలో అవి ఎంతో ఉపయోగపడతాయని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడల వలన శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఎదుగుదల జరుగుతుందన్నారు. అలాగే క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చడానికి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం, శనివారం రెండు రోజులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కిడా పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి. నరసవ్వ, మండల నోడల్ ఆఫీసర్ ఎ.సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి,పావని,అనీఫ్,రవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు నవీన్ కుమార్, నర్సింలు గౌడ్, వసంత, నర్సింగరావు, సీఆర్పీలు యాదగిరి, స్వామి గౌడ్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాల ఆహార వారోత్సవాలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని బూరుగుపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రాలలో పోషకాల ఆహార వారోత్సవాలు భాగంగా పిల్లలకు అన్నప్రసన కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐ.సి .డి.ఎస్ . సెక్టర్ సూపర్వైజర్ భాగ్యమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు మానసికంగా మరియు ఆరోగ్యంగా ఎదగాలంటే ప్రభుత్వం సరఫరా చేసే అంగన్వాడి కేంద్రాల్లో అందుబాటులో ఉండే బాలమృత్. గుడ్లు. వంటి పౌష్టికాహారం ఎంతో అవసరమని. ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు తూకాలు వేయించుకొని పిల్లల ఆరోగ్య లోపాలను సరిదిద్దే బాధ్యత అంగన్వాడి టీచర్లు మరియు సిబ్బంది చూసుకోవాలని. బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పిల్లల ఎదుగుదల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ



పాషా. మండల హెల్త్ ఆఫీసర్ యాదయ్య. ఏ.ఎన్.ఎం. రాణి. ఆశ వర్కర్ రేణుక. అంగన్వాడి టీచర్ స్వరూప. ఆయా సరిత. గంగమని . గర్భిణీలు. మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు....

# జీవనోపాధిని కోసం పేదరికం పారద్రోలేది మహిళా మనులే

**-సుస్థిర ఆదాయంకోసం వ్యాపారాలు చేయాలి**

**-వార్షిక మహాసభలో డిఆర్డిఓ శ్రీనివాసరావు**

**కొల్చారం (ప్రజాజ్యోతి )**
సహజ వనరుల ఆధారంగా జీవనోపాధిని పెంచుకొని భవిష్యత్తులో పేదరికాన్ని పారద్రోలేలా గ్రామ సంఘాలు పనిచేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం నాడు మండల సమైక్యలో 16వ వార్షిక మహాసభ సమావేశం నిర్వహించుకోగా . . ఆర్థిక సామాజిక ప్రగతి అంశాలపై ప్రసంగిస్తూ ఆర్థిక ప్రగతిలో ఇందిరా మహాశక్తి లో భాగంగా సంవత్సరంకుగాను బ్యాంక్ లింకేజ్ 130 శాతం రుణాలు ఇప్పించడం,ప్రతి గ్రామ సంఘంలో 0.5% ఎన్ పిఏ కన్న తక్కువ ఉండాలని, ప్రతి గ్రామంలో సంవత్సరంలో 20 మంది కుటుంబాలు నెలకి 10000 నుండి 30000 వరకు సుస్థిరాదాయం వచ్చేలా వ్యాపారాలను చేయాలని, సామాజిక ప్రగతిలో ప్రతి సభ్యురాలు నా మొక్క నా బాధ్యత కార్యక్రమంలో మండలంలో ని 7482 మంది సభ్యులతో మొక్కలను నాటించాలని



సూచించారు .ఈ కార్యక్రమంలో, డి పి ఎం లు జాన్ కెనడి, ఐబీ , ఫామ్ డిపిఎం ప్రకాష్, ఎంపీడీవో కృష్ణవేణి ఏపీఎం సుశీల్వా, సీసీలు వెంకటేష్, సబిత, విజయలక్ష్మి, తనుజ, ఐసిడిఐసి సుప్రవైజర్. అకౌంటెంట్, లాస్య అధ్యక్షురాలు, శ్వేత, మౌనిక శాంత అశ్విని, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# బకాయిపడిన ఐదు డిఏ లు వెంటనే విడుదల చేయాలి

**-టిపిటిఎఫ్ డిమాండ్**

**మెదక్ (ప్రజాజ్యోతి)**

ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనీ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్)మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగయ్య వెంకట్రామిరెడ్డి లు డిమాండ్ చేశారు.శనివారం మెదక్ లో వారు విలేకర్లతో మాట్లాడారు.గత ప్రభుత్వంలోనే మూడు డిఏ లు పెండింగ్ లో ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మరో రెండు డిఏ లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ నేటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు.గత ప్రభుత్వం వేసిన పిఆర్సీ కమిటీ రిపోర్ట్ వెంటనే తెప్పించుకునే ఆలోచన చేయకపోవడం విచారకరమన్నారు. ఇటీవల జరిగిన కేబినేట్ లో ఉద్యోగులకు కనీసం రెండు డి ఏ ప్రకటిస్తుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశే కలిగించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం,317 జీవో పై మంత్రివర్గ ఉపసంఘం ఏలాంటి నిర్ణయం తీసుకోకుండా వాయిదా వేయడం ఉద్యోగ, ఉపాద్యాయుల సంక్షేమం పట్ల చిత్త శుద్దిని తెలియజేస్తుందని విమర్శించారు.ఎన్నికల ప్రణాళికలో భాగంగా అధికారంలోకి రాగానే పెండింగ్ డిఏ లను వెంటనే చెల్లిస్తామని ప్రకటించిన సీఎం మాటను నిలపెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.నగదు రహిత వైద్య విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనారోగ్య కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గం లక్షల రూపాయలు వెచ్చించి వైద్యం చేసుకోవాల్సిన నేపథ్యంలో ఆర్థికంగా నష్టపోయి తీవ్ర మనోవేదనకు గురి ఆవుతున్నారన్నారు.పిఆర్సీ కమిటీ రికమండేషన్ మేరకు నూతన ఉద్యోగ ఉపాధ్యాయ వైద్య విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు.అన్ని ప్రభుత్వ రంగాలలో ఇటీవలి కాలంలో బదిలీలు, పదోన్నతులు చేయడం అభినందనీయం కానీ అదేసమయంలో బదిలీ కాలం జీతాలను సైతం నేటికీ చెల్లించడం లేదన్నారు.మార్చి నెల నుండి పదవీ విరమణ పొందిన వారికి బెనిఫిట్స్ ఇప్పటికీ చెల్లించకపోవడం శోచనీయమన్నారు. జిపిఎఫ్ ఖాతాలలో దాచుకున్న డబ్బులను, ప్రభుత్వ జీవిత బీమాలో జమ చేసిన డబ్బులను, మెడికల్ రీయింబర్స్మెంట్, సరెండర్ సెలవుల నగతు డబ్బులు సుమారు రెండు సంవత్సరాలుగా ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయని గుర్తుచేశారు.నెలంతా పనిచేసిన ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం పొందడం ఉద్యోగి హక్కు. కొన్ని మెనేజిమెంట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన వేతనాలు ఇచ్చి మరి కొందరికి ఆలస్యంగా చెల్లిస్తున్న పద్ధతి కొనసాగుతుందని దుయ్యబట్టారు.ఉద్యోగులకు న్యాయం చేస్తామని తెలిపిన పాలకులు సాగవేత వైఖరితో వ్యవహరించకుండా వెంటనే బకాయిపడ్డ డిఏలను విడుదల చేసి పిఆర్సీ అమలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.




# తాలేల్మ జిపి వర్కర్ లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**-మల్టీపర్పస్ విధానం వల్ల జిపి కార్మికులకు రక్షణ లేకుండా పోయింది**

**-తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**

**-సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్**

**అందోలు, సెప్టెంబరు21 (ప్రజాజ్యోతి):**

మల్టీపర్పస్ విధానం వల్లే జిపి వర్కర్ లక్ష్మణ్ చనిపోయాడని, తక్షణమే ప్రభుత్వం లక్ష్మణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేసారు. అందోలు మండలం తాలెల్మ జిపిలో మల్టీ పర్పస్ లేబర్ గా లక్ష్మణ్ విధులు నిర్వహిస్తున్నాడు. పంచాయతీకి సంబంధించిన బల్బులు మారుస్తుండగా ఒక్క సారిగా కరెంటు సరఫరా కావడంతో ప్రమాదానికి గురై చనిపోయాడు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు లక్ష్మణ్ బాడీతో జోగిపేట గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద సీఐటీయూ ఆద్వర్యంలో ధర్నా చేసారు. ఈ సంధర్భంగా సీఐటీయూ అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడూతూ మల్టీపర్పస్ విధానం వల్ల జిపి వర్కర్ల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయని అన్నారు. లక్ష్మణ్ మృతికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, లక్ష్మణ్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందించిన అధికారులు విద్యుత్ డిపార్ట్మెంట్ నుంచి 5 లక్షలు చెల్లిస్తామని, జిపి వర్కర్ కు ప్రభుత్వం నుంచి రావాల్సిన 2 లక్షల 30 వేల ఇన్సూరెన్స్ అమలు చేస్తామని, జిపి నుంచి తీర్మానం చేసి రెండు లక్షల రూపాయలు ఇస్తామని ఎంపీడీవో, ఎంపీవో, విద్యుత్ ఏఈ వ్రాతపూర్వకంగా రాసి ఇవ్వడంతో కుటుంబసభ్యులు ధర్నా విరమించారు. ఏరియా ఆసుపత్రి వద్ద నిర్వహించిన ధర్నాలో గ్రామస్తులు ఖలీల్, యాదగిరి, విజయ్, తోటి జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి:**

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సువర్ణ షేట్కర్ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, కౌన్సిలర్ లు అభిషేక్ షేట్కర్, విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, కో ఆప్షన్ సభ్యులు ఉబెద్, అల్లాపూర్ మాజీ సర్పంచ్ ఏక్ నాథ్ తదితరులు ఉన్నారు.

# నారాయణఖేడ్లో 1 కె రన్



**నారాయణఖేడ్:**

ఖేడ్లో స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం పురపాలకసంఘం ఆధ్వర్యంలో 1 కె మార్థన్ రన్ను నిర్వహించారు. స్థానిక తహసీల్ మైదానం నుంచి పట్టణంలోని రాజీవ్ కూడలి వరకు కిలోమీటరు మేర రన్ కొనసాగింది. అనంతరం పురపాలిక కమిషనరు జగ్జీవన్ యువతకు స్వచ్ఛత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేదం ఆవశ్యకతను సమగ్రంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. పురపాలిక పారిశుధ్య విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, సిబ్బంది, పట్టణానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొని వ్యక్తి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

**అల్లాదుర్గం సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**



అల్లాదుర్గం ఆటోను ఢీకొని వ్యక్తి మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసుల ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ముప్పారం ఫ్లైఓవర్ 161 జాతీయ రహదారిపై మెదక్ జిల్లా టేక్మాల్ మండలంకు చెందిన మహమ్మద్ కమర్ ట52ఊ ద్విచక్ర వాహనంతో వెనుక నుండి ఆటో ను ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు కాగా, జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. బైక్ పైన ఉన్న అరవింద్ కు గాయాలు కావడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు .

# సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**పాపన్నపేట,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు పేర్కొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ పార్టీ ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ నర్సింలు మాట్లాడారు.సక్రమంగా హాజరుతో అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని అన్నారు.తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయవద్దని కోరారు.ఇందులో భాగంగా అధ్యాపకులు శ్రీనివాస్,సతీష్, ప్రవీణ్ కుమార్,సంతోష్,శ్రీనివాస్,రమేష్,సంధ్యారాణి,అరుణ,విజయ్,రాములు ,వందన,రాజు,గదీష్,సిబ్బంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ కోర్టును వెంటనే ప్రారంభించాలి

**-అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు కె బ్రహ్మం**

**అల్లాదుర్గం సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**



గత ప్రభుత్వంలో అల్లాదుర్గం కు మంజూరైన జూనియర్ సివిల్ జడ్జి కోటను వెంటనే ప్రారంభించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని బిజెపి నాయకులు, అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు కే బ్రహ్మం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది కింద జేఏసీ ఆధ్వర్యంలో 41 రోజులు నిరాహార దీక్షలు, వివిధ పోరాటల ఫలితాల కారణంగా గత ప్రభుత్వం అల్లాదుర్గం, రేగోడు, పెద్దశంకరంపేట్, టేక్మాల్ పై నాలుగు మండలాల వివిధ న్యాయ సేవల కోసం సివిల్ కోర్టును మంజూరు కావడమే కాకుండా తాత్కాలిక భవనాన్ని కేటాయించడం, భవన మరమ్మత్తుల కోసం 20 లక్షలు ఖర్చు చేసి ఏడాది కావస్తున్న ఇప్పటికీ కోర్టును ప్రారంభించకపోవడం, విడ్డురంగా ఉందని, ఇట్టి విషయంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని అన్నారు. ప్రారంభించకపోవడానికి కారణాలు ఏమిటో తెలియదు కానీ, సుమారు 1800 వందల వివిధ కేసులు మెదక్కోర్టులో పెండింగ్ ఉండడం చేత , సత్వర న్యాయం జరగకపోవడం జాప్యం కారణంగా ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. దయచేసి ఇప్పటికైనా పై కోర్టును వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మరొకసారి జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుంది అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది





**అల్లాదుర్గం సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, చేవల్లే మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకు గ్యాస్ కలెక్షన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీ పథకాలను సంవత్సరం గడవకముందే ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పక్షపాతి అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 500 రూపాయలకే గ్యాస్ కలెక్షన్ పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. ఇదివరకు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ పథకం అమలు చేసిందని, రైతుల క్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్, నాయకులు సదానందం, బేతయ్య, మధు, నాగిశెట్టి,చాకలి రవి తదితరులున్నారు.

# జేఏసీ చైర్మన్ గా దొంత నరేందర్





**మెదక్ (ప్రజాజ్యోతి )**

మెదక్ జిల్లా ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ గా టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఎన్నికయ్యారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఉద్యోగులు, గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు కార్మికులు మరియు విశ్రాంత ఉద్యోగులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఐక్య కార్యాచరణ సమితి సమావేశంలో నరేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా టిఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ట్రెస జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పద్మారావు, టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రణీద్ కుమార్, టిపిటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, టీజీవో బాధ్యులు వేణు కుమార్, టీసిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షులు ఎల్లం, ఎస్ జి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్, టిటియు జిల్లా అధ్యక్షులు శివయ్య, డ్రైవర్స్ అసోసియేషన్ బాధ్యులు సాంసన్ జయకర్లు ఎన్నికయ్యారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన దొంత నరేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అన్ని వర్గాల ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సమస్యల సాధన కొరకై జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్ర జేఏసీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని, ప్రధానంగా మెదక్ జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు అన్ని వర్గాల ఉద్యోగులు, నిరుద్యోగులు విద్యార్థులు వైద్యులు, అడ్వకేట్స్ మరియు జర్నలిస్టులందరినీ మమేకం చేసి జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చడానికి సాయ శక్తుల కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల బాధ్యులు ఎండి ఇక్బాల్ పాషా, ఫజాలుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి, కొంగోటి యాదగిరి, శ్యాంసుందర్, మంగ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా బడికి..భవిష్యత్తుకు ప్రయోజనం

**-మండల విద్యాధికారి నీలకంఠం**

**పాపన్నపేట,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**



పిల్లలను విధిగా బడికి పంపే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని మండల విద్యాధికారి నీలకంఠం పేర్కొన్నారు.శనివారం కొత్తపల్లి ఉన్నత పాఠశాల,లింగాయిపల్లి చీకోడ్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులునిర్వహించినసమావేశంలోపాల్గొనిమాట్లాడారు.తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను ఇంటిదగ్గర చదువుకునేలా చూడాలని,జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తరగతి గదిలో బోధన పాఠాలు విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనంగా ఉంటుందని అన్నారు.విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు.ఇందులో భాగంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు పరశురాం,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులురామ్‌రెడ్డి,ఉపాధ్యాయులుసోమశేఖర్,దత్తురెడ్డి,శివక ుమార్,నాగభూషణం,వేణు,స్వర్ణ ,ప్రసాద్ రెడ్డి,తులసీరామ్,సిఆర్ పి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ బూతులో 200 సభ్యత్వాలు చేయాలి





**- 200 సభ్యత్వాలు పూర్తి చేసిన వారికే క్రియాశీల సభ్యత్వాలు**

**- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి**

**అందోలు, సెప్టెంబరు (ప్రజాజ్యోతి):**

నియోజకవర్గంలోని పలు మండలాల్లో జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలకు హాజరైన సందర్భగా ప్రతీ బూతులో తప్పనిసరిగా 200 సభ్యత్వాలు నమోదు చేయాలని 200 సభ్యత్వాలు పూర్తి చేసిన కార్యకర్తలకే పార్టీ క్రియాశీల సభ్యత్వాలు అందుతాయని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శనివారం అందోలు నియోజకవర్గ పరిధిలోని చౌటకూర్, పుల్కల్, అందోలు, వట్‌పల్లి, రేగోడ్ మండలాల్లో జరిగిన సభ్యత్వ నమోదులో పాల్గొన్న గోదావరి మండల కార్యవర్గం, శక్తి కేంద్ర ఇంచార్జ్ లతో మాట్లాడి పలు సూచనలు చేసారు. పార్టీ నాయకత్వం సూచనలకు అనుగునంగా సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. బూతు అధ్యక్షులతో కలిసి శక్తికేంద్ర ఇంచార్జ్ లు మండల కార్యవర్గం సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతీ బూతులో 200 సభ్యత్వాలకు తగ్గకుండా ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా సమిష్టి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు స్తానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కుల్కర్ని, అందోల్ నియోజకవర్గ ఇంచార్జ్ పోచారం రాములు, అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, వివిధ మండలాల అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ చౌటకూర్, పండరి పుల్కల్, శివచందర్ అందోలు, సురేష్ గౌడ్ వట్‌పల్లి, సంగమేశ్వర్ రేగోడ్, సీనియర్ నాయకులు జగదీశ్వర్, శివప్ప, రమేష్ శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ మ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

**-ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి,**

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్21:**

శివ్వంపేట మండల గోమారం గ్రామంలో యంగ్ మ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అయోధ్య పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి,ఈ కార్యక్రమంలో దొంతి చంద్ర గౌడ్,వాకిటి హనుమంత రెడ్డి,వాకిటి బిక్షపతి రెడ్డి,ముత్యం రెడ్డి,వెంకట్ రెడ్డి,భాషా గౌడ్,సురేష్ గౌడ్,కృష్ణ గౌడ్,శివలింగం గౌడ్,కుంట లక్ష్మణ్,ఆంజనేయులు గౌడ్,మునూరి అంజయ్య,కుంట అంజయ్య,వాకిటి సత్తిరెడ్డి,ఖదీర్, రాకేష్ రెడ్డి,శ్రీశైలం,నరసింహారెడ్డి,మరియు యువకులు,యువ నాయకులు, మరియు యంగ్ మ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. నిమజ్జన కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లను చేశారు.



# లంభోదరుడి లడ్డు పంపిణీ

**-సంతానం లేని వారికి గణపతి లడ్డు ప్రసాదంగా అందజేశారు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్21**

శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానం చాకరిమెట్లలో గణపతి నవరాత్రులు అత్యంత పవిత్రంగా పూజలు అందుకున్న గణపతి లడ్డుకు మనం ఎంత ప్రాముఖ్యత ఇస్తాము అందరు తెలిసింది, కానీ ఈసారి చాకరిమెట్ల అంజయ్య స్వామి దేవాలయంలో నిలిపిన గణపతి చేతిలోని లడ్డూను ఆలయ చైర్మన్ ఆంజనేయ శర్మ సంతానం లేని దంపతులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్21**

శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శివంపేట్ మండలం పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి స్కూల్ బ్యాగ్స్ మరియు పెన్సిల్స్ అందజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,బండారి గంగాధర్,ప్రధానఉపాధ్యాయులు సాయి,లత,అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి,టీచర్ లలిత,రమేష్ విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ,గ్రామ పెద్దలు సత్య గౌడ్,బిక్షపతి గౌడ్,రాంచంద్రం గౌడ్,శేఖర్ గౌడ్,మహేష్ గౌడ్,అనిల్ కుమార్ గౌడ్,మధు గౌడ్,నీరుడి ప్రవీణ్,కుమార్,లింగం,ప్రభాకర్,బాబు,నర్సింగరావు,డేవిడ్,నాగభూషణం, బాలేష్,సాదేవులు,కె బాల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కనిపించుటలేదు

**-ఆచూకీ తెలిపిన వాళ్లకు తగిన పారితోషకం ఇవ్వబడును**



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్21**

శివంపేట మండల కేంద్రంలోని లస్కరి నర్సింలు భార్య లస్కరి నాగమణి,మూడు రోజుల క్రితం పొలం పనికి పోయి ఇంటికి తిరిగి రాలేదు అని,ఆమెకు ఈమధ్య మతిస్థిమితం సరిగ్గా లేదు అని ఆమె కోసం బంధుమిత్రుల వద్ద,మరియు వివిధ దేవాలయాల వద్ద వెతకడం జరిగిందని ,,,, నాగమణి భర్త నర్సింలు అన్నారు. ఒకవేళ మీ గ్రామంలో లస్కరినాగమణి కనిపించినచో కింది నంబర్లకు ఫోన్ చేయగలరు. 9000261434,8008262613,9177879125,ఫోన్ చేసిన వ్యక్తులకు తగిన పారితోషకం ఇవ్వబడును అని నాగమణి బంధువులు అన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాధించాలి




**నారాయణఖేడ్, సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**

నికార్సైన తెలంగాణ వాది,స్వాతంత్ర సమరయోధుడు,తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సాధించాలని నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. శనివారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ ఫోటోకి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనే ధ్యేయంగా తన ఇల్లుని ఆఫీస్ గా మార్చి అనేక కార్యకలాపాలు కొనసాగించి, మంత్రి పదని సైతం తృణప్రాయంగా వదిలిన మహానీయుడని కొనియాడారు. కాగ ఈనెల 27న కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల పద్మశాలి కుల బాంధవులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణ పద్మశాలి కుల బంధవులు పాల్గొన్నారు.

## మరమ్మత్తుల కారణంగా విద్యుత్ కు అంతరాయం



శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్21

మరమ్మత్తుల కారణంగా పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం,ఆదివారం ఉదయం 11 గంటల నుండి 1 గంటల వరకు 33 kv లైన్ షిఫ్టింగ్ మరియు మరమ్మతులు కారణంగా చిన్నగొట్టి ముక్కుల పెద్ద గొట్టిముక్కుల,తిమ్మాపూర్, చెన్నాపూర్,గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది ఏఈ సాయికుమార్ తెలిపారు.

## సామాజిక న్యాయానికి నిదర్శనం కాంగ్రెస్ ప్రజాపాలన

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం కాంగ్రెస్ ప్రజాపాలన అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మోపతయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చరిత్రలో మొదటిసారిగా నామినేట్ పోస్టులలో సామాజిక న్యాయం ప్రకారం నియామకం జరగడం హర్షనియమని అన్నారు. ప్రస్తుతం 4 నామినేట్ పోస్టులలో మద్దిమడుగు దేవాలయం చైర్మన్ ఎస్టీలకు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్సిలకు, పాల శీతలికరణ చైర్మన్ బీసీలకు, ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఓసిలకు ఇచ్చి అచ్చంపేట చరిత్ర లో నామినేట్ పోస్టుల విషయంలో చరిత్ర తిరగరాశాదని అన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వాన్ని మరియు సిఎం రేవంత్ రెడ్డిని, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణను విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని అన్నారు.

## ఆటో బైక్ ఢీ తీవ్ర గాయాలు

(ప్రజాజ్యోతి )వంగూరు సెప్టెంబర్ 21



మండలంలోని తిప్పరెడ్డిపల్లి గ్రామ శివారులో ఈరోజు గాజర గ్రామానికి చెందిన వంగ విష్ణు గౌడ్ గారి ఆటో కు,నిజాంబాద్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ చారీ బైక్ రాంగ్ రూట్ లోఅధిక వేగంతో వచ్చి ఆటో ను ఢీకొట్టడం తో వంగ విష్ణు గౌడ్%ని%కుతీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన వెల్0డ లోని యేన్నాం హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు తరలించడం జరిగింది... ప్రస్తుతం వంగ విష్ణు గౌడ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది అని వైద్యులు తెలిపారు

# కేజీబీవీల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి





నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని నియమించేందుకు శనివారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని డీఈఓ కార్యాలయంలో పిలిచిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమం పూర్తయిందని బాలిక విద్యా పర్యవేక్షణ అధికారిని శోభారాణి తెలిపారు. కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న 41 బోధన సిబ్బందిలో ఏడు పోస్టుల రిజర్వేషన్లకు సంబంధించిన అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో ఏడు పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేజీబీవీ లో సబ్జెక్టుల వారీగా ఖాళీగా ఉన్న 34 పోస్టులకు సంబంధించి 1:3 ప్రకారం 92 మంది అభ్యర్థులను పిలువగా నేడు 65 మంచి అభ్యర్థులు, అలాగే నాగర్ కర్నూల్ పట్టణంలో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఖాళీగా ఉన్న రెండు పోస్టుల భర్తీకి 5 మంది అభ్యర్థులను పిలువగా నలుగురు అభ్యర్థులు శనివారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైనట్లు ఆమె తెలిపారు. ఈ ధ్రువపత్రాల పరిశీలనలో సమగ్ర శిక్ష గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, నోడల్ అధికారి కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్,, మురళీధర్ రెడ్డి, యజిఎఫ్ సెక్రటరీ పాండు, సెక్షన్ క్లర్క్ వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వీర తెలంగాణ నాటక ప్రదర్శనశాల

(ప్రజా జ్యోతి )వంగూరు సెప్టెంబర్ 21



వంగూరు మండలం డిండి చింతపల్లి , గ్రామంలో ఈరోజు ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శౌర్య యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా వీర తెలంగాన నాటక ప్రదర్శన కళాకారులచే ఇచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కళారూపాల ద్వార వెట్టి చాకిరి,దోపిడీ,విసునూరి రామచంద్రారెడ్డి ( దొర)దౌర్జన్యం, ఆగడాలు. వెనుకటి కాలం లో ఎలాఉన్నాయి ,పండించిన పంటను కూడా భూస్వాములకు (దొర ) అప్పగించాలి. ఎవరైనా చేసిన పనికి తగిన కూలి అడిగితే వారిని చిత్రహింసలు పెట్టారని దునేవారికి భూమి కావాలి అడిగితేకాశీమ్ రజ్వీ కి చెప్పించి సైన్యాన్ని పెట్టిన చంపించేది 4000 మంది ప్రాణాలు వర్తించారుఇలాంటి దుర్భర పరిస్థితుల్లో సంఘం నాయకుల సహకారంతో వెట్టి చాకిరి వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని,చైతన్య పరచి పోరాటరూపం దాల్చిదొరలను ,పెత్తందారీ విధానాన్ని బద్దలు కొట్టి కమ్యూనిస్టుల నాయకత్వాన పది లక్షల ఎకరాలను పేదలకు పంచింది.వెట్టిచాకిరి విముక్తి చేసింది.తెలంగాన సాయుధ రైతాంగ పోరాట చరిత్రను డిండి చింతపల్లి గ్రామ ప్రజలకు ప్రజానాట్య మండలి కళాకారులు క్లారూపాల ద్వారా ప్రదర్శనలు ఇచ్చినారు ఈకార్యక్రమంలో పిఎన్ ఎం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు కట్ట నరసింహ, ప్రధాన కార్యదర్శి ఆనంద్,కళాకారుల బృందం జిల్లా కన్వీనర్ బొల్లి జగన్,సిపిఎం, వంగూరు మండల కార్యదర్శి బి బాలస్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు, మండల కార్యదర్శి ఉప్పునూతల మండల కార్యదర్శి నాగరాజు, లక్ష్మయ్య బాబు బి,శివరాములూ,గ్రామప్రజలు,గంటల గోపాల్, టిల్లు శ్రీనివాస్ రెడ్డి,మల్లయ్య సత్యం,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం పోషణ్ అభియాన్ కార్యక్రమం



-ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

అచ్చంపేట సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి )



మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్టు అచ్చంపేట వారి ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌష్టికాహార ప్రాధాన్యత తెలిపేందుకే పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పోషకాహార లోపంతో గర్భిణీలు, చిన్నారులు అనారోగ్య పాలవుతున్నారు అని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఐసిడిఎస్ పథకం అంగన్వాడి ద్వారా చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. గర్భిణీలు చిన్నారులు తీసుకునే ఆహారంలో పోషకాహార ప్రాధాన్యతను గుర్తించి, అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య ఆరోగ్యశాఖతోపాటు గ్రామాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, ఎంపీడీవో పి మధుసూదన్, సి డబ్ల్యూ ఓ రాజేశ్వరి, సిడిపిఓ లక్ష్మీ,కమల,పోషణ అభియాన్ కార్యకర్తలు,విజ్ఞాన్, ప్రదీప్, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి గెలుపొందిన సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 21:**



జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడేపల్లి మండలం శాంతినగర్ లో సరస్వతి విద్యానికేతన్ పాఠశాలస్కూల్ విద్యార్థి,33 జిల్లాలలో జోగులాంబ గద్వాల జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి గంగా నిషిత. చిత్రలేఖనం పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన గంగా నిషిత చిన్న జీయర్ స్వామి చేతులమీదుగా పదివేల నగదు మరియు ప్రశంసా పత్రం అందుకున్న గంగా నిషిత.జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల నుంచి దాదాపు 500విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్న సందర్భంలో గంగా నిషిత కి మొదటి బహుమతి పదివేల రూపాయల చెక్కును చిన్న జీయర్ స్వామి చేతులు మీదుగా అందుకోవడం జరిగింది.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామిజీ మంగళా శాసనములతో, ప్రజ్ఞా వికాస్,ప్రైవేట్ స్కూల్స్ ట్రస్మా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పాఠశాల మరియు జిల్లా స్థాయి వ్యాస రచన,చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మమత మాట్లాడుతూ.. ఏడవ తరగతి చదువుతున్న రామాపురం గ్రామానికి చెందిన గంగా నిషిత రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచి సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ శాంతినగర్ కు మరియు జోగులాంబ గద్వాల జిల్లాకు చాలా మరియూ మా స్కూల్ కి మంచి పేరు తెచ్చిందని.అంతేకాకుండా చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును మరియు ప్రశంసా పత్రాన్ని కూడా అందుకోవడం చాలా మంచి విషయమని తెలియజేశారు. విద్యార్థులు తమలోని కలలను సందర్భాన్ని బట్టి వినియోగించుకుని చదువుతోపాటు అన్ని పోటీలలో ముందుండాలని ప్రిన్సిపాల్ ఎన్,రవి అభినందించడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు గంగా నిషిత పాఠశాల ఉపాధ్యాయులు గోవిందు,నవీను, రాఘవేంద్ర,మాధవి ఇతర ఉపాధ్యాయుల బృందం అందరూ అభినందించడం జరిగింది.



# జెనీవాలో భారత బాధితుల ఫోటో ప్రదర్శన





## -ఈకో ఫాన్ సొసైటీ ఫోటో ప్రదర్శనలో పాల్గొన్న
## -మెట్టు సాయి సంపత్

**బషీరాబాద్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామానికి చెందిన మెట్టు సాయి సంపత్ ఈనెల 20వ తేదీనఈకో ఫాన్ సొసైటీ ఇటీవల జెనీవాలోని యునైటెడ్ నేషన్స్ బ్రోకెన్ చెయిర్ వద్ద "భారత్‌లో ఉగ్రవాద బాధితుల" పై ఫోటో ప్రదర్శనను నిర్వహించింది. ఈ కోపాన్ సొసైటీ ఫోటో ప్రదర్శనలో మెట్టు సాయి సంపత్ పాల్గొన్నారు. ఈ ప్రదర్శన ఉగ్రవాదం వల్ల మానవ జీవితాలపై కలిగిన తీవ్ర ప్రభావాన్ని తెలియజేసే ప్రయత్నం.ఈ ప్రదర్శనలో ఉగ్రదాడులకు బలైన అమాయక ప్రజల ఫోటోలు, వారి కుటుంబాల కష్టాలు, మరియు వారు ఎదుర్కొన్న బాధలను ప్రతిబింబించే దృశ్యాలుఉన్నాయి.భారతదేశంలో ఉగ్రవాదం వల్ల ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారు, వారి కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఈకో ఫాన్ సొసైటీ ఈ ప్రదర్శన ద్వారా ఈ బాధితుల గళాన్ని ప్రపంచానికి వినిపించేందుకు, అంతర్జాతీయ సమాజాన్ని వారి సమస్యలపై దృష్టి సారించేందుకు ఉద్దేశించింది. జెనీవాలోని యునైటెడ్ నేషన్స్ బ్రోకెన్ చెయిర్ ప్రాంతం ఎంచుకోవడం చాలా ప్రాముఖ్యంగా చెప్పుకోవచ్చు, ఎందుకంటే ఇది ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన చర్చలకు సాక్ష్యం ఉన్న ప్రదేశం. ఈకో ఫాన్ సొసైటీ ఫోటో ప్రదర్శన ద్వారా, ఐక్యరాజ్యసమితి వేదికపై గ్లోబల్ టెర్రరిస్ట్‌లుగా భారతదేశం ప్రకటించినప్పుడల్లా, శాశ్వత సభ్యులు తమ వేటో అధికారాలను ఉపయోగించి వ్యతిరేకిస్తు, భారతదేశం చేసిన ప్రయత్నాలపై ప్రపంచ ఉగ్రవాదులుగా ప్రకటించే విషయంలో వెటో అధికారాల రాజకీయం చెయ్యడం హేయమైనా చర్య.ఈ ప్రదర్శన ద్వారా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక గట్టిపోరాటం అవసరం ఉందని, బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ప్రపంచానికి సందేశాన్ని ఇవ్వడమే లక్ష్యం. ఫోటోలు మాత్రమే కాదు, బాధితుల జీవితాల కథలు కూడా ప్రదర్శనలో ఒక ప్రధాన భాగంగా నిలిచాయి. దీనితో ప్రపంచమంతా ఉగ్రవాదం నుండి ఎదుర్కొనే బాధల గురించి మరింత అవగాహన పెంపొందించుకోవడం సాధ్యమైంది.పాల్గొనేవారిలో దౌత్యవేత్తలు, ఎన్జీవోలు, మానవ హక్కుల ప్రతినిధులు మరియు మీడియా సిబ్బంది ఉన్నారు. ఈ ఫోటో ప్రదర్శన ద్వారా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సందేశం ఇవ్వడమే ఈకో పాన్ లక్ష్యమని సాయి సంపత్ అన్నారు.



# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**బొమ్మరాస్పేట్: సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**

సర్వేపల్లి రాధాకృష్ణన్ (సెప్టెంబర్ 5)జయంతి వారోత్సవాల సందర్భంగా మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు శనివారం రోజుమండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో 9 మంది ఉత్తమ ఉపాధ్యాయుల కు సన్మాన కార్యక్రమంనిర్వహించారు.ఆయాపాఠశాలలో విధులు నిర్వహిస్తున టువంటి ఎం ప్రశాంత్ కుమార్ జడ్పిహెచ్ఎస్ బొమ్మరాస్పేట్, శరణప్ప ఆశ్రమ పాఠశాల బొట్లవోని తండా.శివకుమార్ జడ్.పి.హెచ్.ఎస్ చౌదర్పల్లి,కే సత్యవతి నాగిరెడ్డిపల్లి, సీమా పర్వీన్ రేగడి మైలవరం, ఎస్ సునీత బురాన్పూర్, కే మహేశ్వరి మదనపల్లి తండా ,జి కావేరి మదనపల్లిసి ఆర్ పి సోమ్లా.. తదితరులకు ఎంఎన్ఓ ఎంఈఓ ఉపాధ్యాయ సంఘాలు సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమం మండల విద్యాధికారి రామ్ రెడ్డి నోడల్ ఆఫీసర్ హరిలాల్ ,చౌదర్పల్లి జిహెచ్ఎం రవీందర్ గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గౌరారం గోపాల్ ,నరేందర్ గౌడ్ బాకారం చంద్రశేఖర్,మల్లయ్య అనిల్ కుమార్.శశిధర్ జిల్లా కార్యదర్శి మల్లేష్ రూప ప్రధాన కార్యదర్శి ఎజస్ ఐమాద్ అమ్మానాన్న ఫౌండేషన్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉతదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల పేర్లు సరి చేసుకోవడానికి అవకాశం

## - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " మహాలక్ష్మి పథకం రూ.500 లకు వంట గ్యాస్ సిలిండర్లు " లో బాగంగా లబ్ధి దారులకు వారి పేర్లు, నెంబర్లు సరి చేసుకొనుటకు అవకాశము కల్పిస్తునట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్పిజి వినియోగదారుల వివరాల తప్పులను సవరించవలసిందిగా సంబంధిత ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారి చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల పేర్లు, నెంబర్లు తప్పుగా ఉన్నచో సంబంధిత గ్యాస్ ఎజేన్సిలకు ఆదార్ కార్డు, రేషన్ కార్డు , బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని వెళ్లి ఇకేవైసి నమోదు చెయించుకొని తదుపరి ప్రజా పాలన సేవ కేంద్రములందు వార్డు ఆఫీస్ లలో ఏం పి డి ఓ లతో నమోదు చెయించుకొవలసిందిగా ఆయన సూచించారు. ఇట్టి అవకాశాన్ని ప్రతి వినియోగదారు,లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 159 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ సంపత్ కుమార్



**బషీరాబాద్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ భార్య లక్ష్మి మొదటి కాన్పు సందర్భంగా రక్తము అవసరమని కంసాన్పల్లి గ్రామస్తులు తెలపడంతో వెంటనే స్పందించి 159 వ సారి రక్తదానం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, రక్తదానం చేసినందుకు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు సంపత్ సార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి




**మోమిన్ పెట్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన పూర్వ పౌష్టికారాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ ఒకటో సెంటర్ టీచర్ ఎంఏ మంగమ్మ రెండవ సెంటర్ టీచర్ పి రాములమ్మ పేర్కొన్నారు శనివారం మోమిన్పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వము ఆరోగ్యంగా ఉండటానికి పౌష్టికారాన్ని ఇస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గర్భిణీ స్త్రీలకు గుడ్లు పాలు అంగన్వాడి సెంటర్లు లభ్యమవుతాయని దానిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సులోచన ఆశా వర్కర్స్ ఎల్.అంజమ్మ.ఎం.మంగమ్మ ప్రైమర్ స్కూల్ టీచర్స్ సుమలత నాగలక్ష్మి శకుంతల స్కూల్ చైర్మన్ చిన్న రాజు గ్రామ పెద్దలు మల్లేశం శాంతప్ప విజయ్.అంగన్వాడి ఆయలు ఎన్. లక్ష్మి. బి.అనసూయ గర్భిణీ స్త్రీలుతదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

# ఆర్ఎంపీ డాక్టర్ పై కేసు నమోదు

-ఆస్పత్రి నిర్వాహకులకు షోకాస్ నోటీస్ జారీ చేశాం
-ముగ్గురు కమిటీ బృందంతో విచారణ జరిపించి
-కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం
-డిఎంహెచ్ఓ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి
-ఆర్ఎంపీ డాక్టర్ పై నిర్భయ చట్టం కింద కేసు నమోదు
-నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య




**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సహస్త న్యూ లైఫ్ ఆస్పత్రి లో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఎత్మ తపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి స్వప్న భర్త నరేందర్ రెడ్డి భార్య బాధితురాలు తమ తల్లితో జ్వరం బాధతో న్యూ లైఫ్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ నిమిత్తం రాగా ఆర్ఎంపీ డాక్టర్ ఎండి సమీర్ బాధిత తో అసభ్యంగా ప్రవర్తిస్తూ.. మాటల్లో దింపుతూ పెండ్లి ఎన్ని అయ్యి ఎన్ని సంవత్సరాలు అయితుంది అని ఆర్ఎంపీ డాక్టర్ అడుగగా ఐదు సంవత్సరాలు అయిందని బాధితురాలు తెలుపగా నీ భర్త వల్ల సంతానం కలగాదు.. మా వద్ద సంసారం చేస్తే గర్భం దాల్చుతుందని బాధిత మహిళా పట్ల సభ్య సమాజం తలదించుకునేలా .. ఆటవీక0గా దురుసుగా ప్రవర్తించిన ఆర్.ఎం.పి డాక్టర్ ఎండి సమీర్ ను నిలదీయగా.. కొంతమంది బాధితురాలను అడ్డుకోగా ఆర్ఎంపీ డాక్టర్ దొడ్డి దారిన పారిపోయి నా ఘటన బుధవారం రోజు సాయంత్రం చోటుచేసుకుంది.. ఇదిలా ఉండగా బాధ్యత మహిళ తమ బంధువులు భర్తతో కన్నీరు పర్యంతమై రోదిస్తూ విషయం చెప్పగా గురువారం రెడ్డి సేవా సంఘం మహిళా మహిళలు, మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సీఐ కనకయ్యకు ఫిర్యాదు చేశారు.. అనంతరం ఆస్పత్రి ముందర రాష్ట్ర రోకో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టగా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అన్ని విధాలుగా న్యాయం చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడం ద్వారా ధర్నా విరమింప చేశారు. అనంతరం ఆర్.ఎం.పి ఎండి సమీర్ పై కేసు నమోదు చేసి ఆస్పత్రిని సీజ్ చేయాలని మహిళలు భీష్మించుకొని కూర్చోవడం ద్వారా సిఐ కనకయ్య ఆసుపత్రిని గురువారం తాళం వేసిన విషయం విధితమే.. గతంలో కూడా ఈ ఆస్పత్రిలో ఎన్నో పర్యాయాలు సంఘటనలు చోటు చేసుకున్నాయని అనేక ఆరోపణలు ఉన్నాయి. కాగా ఆర్ఎంపీ డాక్టర్ పై సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్న ఇంతవరకు చర్యలు చేపట్టడం లేదని పలువురు మహిళా సంఘం నాయకులు రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులనుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. డాక్టర్లపై షోకాస్ నోటీస్ జారీ చేశాం సహస్ర న్యూ లైఫ్ ఆస్పత్రిలో జరిగిన సంఘటనపై బాధిత మహిళ ఫిరాదు మేరకు ఆస్పత్రితో పాటు ఎంబిబిఎస్ డాక్టర్ తో పాటు ఆర్ఎంపీ డాక్టర్ ఇద్దరిపై షోకాస్ నోటీస్ జారీ చేశామని

ఆస్పత్రి పై కూడా నోటీసులు అతికించామని విచారణలో భాగంగా కమిటీ సభ్యులుగా ముగ్గురిని నియమించడం జరిగిందని కమిటీ సభ్యుల్లో డిప్యూటీ డిఎంహెచ్ ఓ, గైనకాలజిస్ట్ ,ప్రోగ్రాం అధికారి జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి ఆ నివేదికను కలెక్టర్కు పంపించడం జరుగుతుందని ఆ తర్వాత కలెక్టర్ ఆదేశాల మేరకు ఫోక్సో చట్టం కింద క్రిమినల్ కేసు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టుతామని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టుతామని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీ డాక్టర్లపై వైద్యం చేయకుండా నివారించే విధంగా బృందంతో చర్యలు చేపడతామని ఆమె వివరణలో పేర్కొన్నారు ఆర్ఎంపీ డాక్టర్ పై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేశాం న్యూ లైఫ్ హాస్పిటల్లో జరిగిన సంఘటన నేపథ్యంలో బాధితురాలు సింగిరెడ్డి స్వప్న కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆర్ఎంపీ డాక్టర్ ఎండి సమీర్ పై నిర్భయ చట్టం 354%ఘ% సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని, ఘటన జరిగినప్పటి నుంచి నేటి వరకు ఎంబీబీఎస్ డాక్టర్ సమీ ఆబ్ స్టాండింగ్ పరారీలో ఉన్నాడని సీఐ కనకయ్య పేర్కొన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ ను త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని వివరణలో సీఐ కనకయ్య వివరించారు.

# వివక్షకు తావులేని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి




- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

సమాజ మార్పులో భాగంగా ప్రజల్లో సమానత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధ్యక్షన జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ , ఎస్టీల అత్యాచారాల కేసులకు సంబంధించిన విషయాలపై సమీక్షించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మాట్లాడుతూ... నేర ప్రవృత్తి, వివక్షకు తావులేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని ఆయన తెలిపారు. అత్యాచార కేసులకు సంబంధించి పోలీస్ అధికారుల సహకారం తీసుకుంటూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. దళితులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, వారిలో మనస్థైర్యాన్ని పెంపొందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రాముఖ్యతను కళాబృందాల ద్వారా అవగాహన కల్పించాలని ఆయన అధికారులు సూచించారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావునీయకుండా నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని అతి తొందరలో ఇవ్వడం జరుగుతుందని సభాపతి హామీ ఇచ్చారు. జిల్లాలో కేసులను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా డివిఎంసి సమావేశాలు నిర్వహించాలని సభాపతి అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో సూచిక బోర్డులను ప్రదర్శింపచేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి పోలీస్, రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎస్సీ , ఎస్టీల భూ సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా పనిచేయాలని సభాపతి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ , డిఎస్సిడిఓ మల్లేశం, డిబీసీడిఓ ఉపేందర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎఫ్ఓ వెంకన్న, డీఎస్ఓ మోహన్ బాబు, కమిటీ సభ్యులు అనంతయ్య, జగదీష్, దస్తప్ప, కిరణ్ రోనాల్డ్, సురెందర్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు యాక్సిడెంట్ల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలి






**- పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

జిల్లా పోలీస్ అధికారులందరు రోడ్ ఆక్సిడెంట్ లపైనా ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఆక్సిడెంట్ లు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కే.నారాయణ రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్పి ముందుగా జిల్లాలో నమోదు అయిన కేసుల వివరాలను, పెండింగ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని అట్టి కేసులను డిఎస్పి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ అధికారులందరు రోడ్డు ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు కేసులను తగ్గించుట పైన తమ తమ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సిసిటివి ల ఏర్పాటు, వెహికిల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, మట్కా , జూదం లాంటి అసాంఘిక కార్యకలపాలపైనా ఎన్ఫోర్స్ మెంట్ వర్క్ పెంచాలని అన్నారు, ఆక్సిడెంట్ లు, ఆత్మహత్యలు జరుగకుండా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, 5ఎస్ పద్దతిని ప్రతి పోలీస్ స్టేషన్ లో పాటించాలని నిర్లక్ష్యం వహించకుండా కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ లోని ప్రతి ఫంక్షనల్ వెర్టికల్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్‌బిడబల్యూ లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. పాత నేరస్థులు, రౌడీ షీటర్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కౌన్సెలింగ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లలో నమోదైన గ్రేవ్ కేసులలో నిందితులకు తప్పని సరిగా శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలని, మహిళలపైనా జరుగుతున్నా నేరాలు, ఎస్సి,ఎస్టి సంబంధిత లాంటి నేరాలపైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డైల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి ,తాండూర్, పరిగి, వికారాబాద్ డిఎస్పి,జిల్లా ఇన్స్పెక్టర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, జిల్లా ఎస్ఐ అధికారులు, ఆర్ఐ లు,ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం




**యాలాల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

'గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వర: గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమ".. ఈ ప్రపంచంలో గురువే సమస్తం, విద్యాబుద్ధులు నేర్పి.. మన ఎదుగుదలకు తోడ్పడే గురువులకు మనం ఎంతిచ్చినా రుణం తీర్చుకోలేమని ఎంపీడీవో పుష్పలీల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో వారు అధ్యక్ష స్థానం వహించి మాట్లాడుతూ... మనం ప్రయోజకులమై ఉన్నత స్థానాలను అధిరోహించడమే అసలైన గురుదక్షిణ అని అన్నారు. పురాణేతిహాసాలు సైతం పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని తెలిపాయన్నారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ... గురువుకు దైవత్వాన్ని ఆపాదించాయన్నారు. అందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్నారన్నారు. అనంతరం తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయవృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి ఉపాధ్యాయులు వెన్నుముక్క లాంటివారని, బావి తరాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. నాలుగు గోడల మధ్య ప్రపంచంలో జరుగుతున్న విషయాలను తెలిపే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు.మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎదుటివారికి బోధించటం వల్ల, తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని బాగా నమ్మిన వ్యక్తి ఆయనన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులను నడిపిస్తూ భావి భారత పౌరులుగా తయారు చేస్తున్న ఉపాధ్యాయులకు శతకోటి వందనాలు అని అన్నారు. మాతృభాషలోని మాధుర్యాన్ని చవిచూపిస్తూ తెలుగులోని వెలుగును అందిస్తూ, పిల్లల సేవలో, జీవితం ధన్యమని భావిస్తూ, తల్లిదండ్రులని ఆదరిస్తూ, ఉపాధ్యాయ వృతి జీవితాన్ని ప్రజలకు అంకితం చేస్తున్న ప్రతి ఉపాధ్యాయులకి తన శు భాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.




# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**-తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో**



**కొడంగల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, సమయాన్ని వృధా చేయరాదని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ గౌడ్ అన్నారు. కోడంగల్ మున్సిపల్ లోని ఇంద్రానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,బోంరాస్ పేట్ మండలంలోని పూర్య నాయక్ తండా, ఎన్కేపల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, కలరింగ్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు మండల అధ్యక్షులు అబ్దుల్ హక్. గౌరారం గోపాల్. బాకారం చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి**



**కోడంగల్ సెప్టెంబరు 21 ప్రజా జ్యోతి న్యూస్**

సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. గుర్నాథ్ రెడ్డి అన్నారు. కోడంగల్ మున్సిపల్ లోని మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రోసిడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ , వైస్ చైర్ పర్సన్ ఉషారాణి. కౌన్సిలర్లు మధుసూదన్ యాదవ్. వెంకట్ రెడ్డి. శంకర్ నాయక్ , రమేష్ , మరియు మున్సిపల్ అధికారులు ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో మరో భూ కుంభకోణం వెలుగులోకి



**-ప్రభుత్వ కళ్ళు గప్పి 39 ఎకరాలలో అక్రమ లేఔట్లు**

**-అసలైన వారసులకు దక్కని భూమి**

**-తాండూరు సబ్ కలెక్టర్ తో పాటు తాహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ సురాజ్ సింగ్ ఠాగూర్**

**తాండూర్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :-**

ఎలాంటి హక్కుదారులు కాకపోయిన కూడ అక్రమంగా విక్రయించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టిందని తాండూర్ మాజీ కౌన్సిలర్ సూరజ్ సింగ్ ఠాకూర్ తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తాహసీల్దార్ తారా సింగ్ లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని సర్వేనెంబర్ 4, 6, 7, 142, 143, 129లో గల 39 ఎకరాల భూమికి సంబంధించి ఎలాంటి హక్కు దారు కాకున్నప్పటికీ ఇతరులకు భూమిని తన పేరిట మార్చుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినందుకు గాను అట్టి వ్యక్తులపై ప్రభుత్వం ద్వారా జరిమానా విధించుటకై రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. సర్వే నంబర్ 130 ప్రభుత్వ భూమిని కూడ 129 సర్వే నంబర్ పేరుతో అక్రమ లేఅవుట్ చేసి విక్రయించినందుకు గాను విక్రయదారులపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశానని చెప్పారు. ఇట్టి భూమి కుర్షిద్అలీ అనే భూ యజమానిపై ఉన్న ఆస్తికి సంబంధించి 130 సర్వే నెంబర్ కు కూడా మేమే హక్కుదారులమని అక్రమంగ ప్లాట్లు చేసి విక్రయించారన్నారు. 39 ఎకరాల స్థలంలో అక్రమ లేఅవుట్ చేసినందుకు విక్రయించినందుకు10 శాతం భూమిని ఆటస్థలం పార్క్ ఏర్పాటుకు వదలలేరన్నారు. ఇట్టి విషయంపై అధికారికంగా 25 శాతం జరిమానా విధించాలని ఫిర్యాదులలో పేర్కొన్నారు. అప్పట్లో తహసిల్దారు తాండూర్ కార్యాలయం నుండి రెవెన్యూ అధికారులను లోబరుచుకొని ప్రలోభ పెట్టిన కుర్షిద్ అలీ ముక్తార్ అలీ ,అసర్ అలీ, నిసార్ అలీల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీ విషయంపై ఉన్నత అధికారులు విచారణ జరిపి క్రిమినల్ కేసుతోపాటు అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 129 సర్వే నంబర్ లో గల భూమి హైదరాబాద్ రోడ్డు మార్గంలో 10 దుకాణాలు ఉండే 129 సర్వేనెంబర్ భూమి దీనికి యజమాని కుర్షిద్ ఆలీ అమెరికా నివాసి ఈ దుకాణాలతో సహా రిజిస్ట్రేషన్ చేస్తే ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి వస్తుందనే ఉద్దేశంతో అక్రమంగా దుకాణ సముదాయాన్ని ఏర్పరచారన్నారు. ప్రభుత్వ భూమి 130 సర్వే నంబర్ లో గల భూమిని కూడా కలిపి అక్రమ లేఅవుట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి అక్రమ లే-అవుట్ నిర్మాణాలను తొలగించాలని కోరారు. వెంటనే విచారణ జరిపి 130 సర్వే నంబరు ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని ఫిర్యాదులో అధికారులకు విన్నవించారు. సాయిపూర్ సర్వే నెంబర్ 1 ప్రభుత్వ భూమిని కూడా ప్లాట్లు చేసి విక్రయించిన అసర్ అలీ, నిసర్ అలీ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ స్థలాన్ని కాజేశారు ప్రభుత్వ సర్వే నెం 130 విస్తీర్ణంలో గల 0-36 గుంటల ప్రభుత్వ భూమి హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గం లారీ పార్కింగ్ ఎదురుగా ఉన్నటువంటి భూమిని కబ్జాకు చేసుకున్న వ్యక్తులపై చర్య తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ సురాజ్ సింగ్ ఠాగూర్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ఆక్రమించుకున్న స్థలము విలువ సుమారు రూ 25 కోట్లు ఉంటుందన్నారు. ఇట్టి స్థలమును ఎండీ అశ్రర్ అలీ , ఎండీ నిసార్ అలీలు 129 సర్వే నంబర్ గా మార్చుకుని తాండూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తేది 23-07-2024 మరుసటి రోజు అనగా తేది 24-07-2024 రోజు 1. డాక్యుమెంట్ నెంబర్ 2600/2024. డాక్యుమెంట్ నెంబర్ 2599/2024. 3. డాక్యుమెంట్ నెంబర్ 2586/2024. డాక్యుమెంట్ నెంబర్ 2585 /2024. ఇట్టి దస్తావేజులలో విక్రయ పత్రములను సృష్టించి దుర్బుద్ధితో దురాలోచనతో తప్పుడు పత్రములను సృష్టించి సర్వేనెంబర్ 129 నెంబర్ రాసి ప్రక్క ప్రక్కన గల 130 ప్రభుత్వ భూమిని ఒక లక్ష రూపాయల గజము చెప్పిన విక్రయించుకున్నారన్నారు. ఇట్టి ప్రభుత్వ భూమిని ఆశ్రర్ అలీ నిసార్ అలీ విక్రయించడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బ్లూ కోల్ట్ విధులకు ఆటంకం

**-అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ దుర్వినియోగం**

**-ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ సంతోష్ కుమార్**

**తాండూర్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:-**



అర్ధ రాత్రి వేల టోల్ ఫ్రీ నెంబర్ 100కు దయల్ చేసి బ్లూ కోర్ట్ పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అన్వర్ పాషా పై పట్టిన పోలీసులు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు . పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ పట్టణం గాంధీనగర్ ప్రాంతానికి చెందిన అన్వర్ పాషా తండ్రి జబ్బర్ మియా అనే వ్యక్తి పక్క ఇంట్లో నివాసం ఉండే గిరిజన గోపాల్ తండ్రి రాంచందర్ రావు వయస్సు 50 సంవత్సరాల వ్యక్తి డబ్బుల విషయంలో గొడవపడి దాడి చేసి అట్టి వ్యక్తిని గాయపరిచగా పక్క ఇంట్లో నివాసం ఉండే ముకేష్ అనే వ్యక్తి అత్యవసర సహాయం కోసం ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయగా స్పందించిన బ్లూ కోల్ట్ పోలీసులు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బండి నరేష్, హోమ్ గార్డు నగేష్ లు అక్కడికి చేరుకొనగా అన్వర్ పాషా అనే వ్యక్తి అక్కడికి వెళ్లిన పోలీస్ సిబ్బందిని నెట్టివేయడంతో పాటు దుర్భాషలాడుతూ తమ విధులకు ఆటంకపరిచాడని కానిస్టేబుల్ బండి నరేష్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అట్టి అయినా అన్వర్ పాషా పైన కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సిఐ జి సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సహాయం కోసం ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్లను దుర్వినియోగం చేసుకోవడంతో పాటు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఆటంక పరిస్తె అట్టి వ్యక్తులపైన చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి స్వాగతం పలికిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో జరిగే కార్యక్రమానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ దగ్గర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, హరినాథ్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, దేవేందర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఆవుల శివశంకర్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పనిభారం, అధిక ఒత్తిడితో సతమతమవుతున్న ఏఈవోలు

**-జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డికి ఏ ఈ ఓ ల మెమోరండం అందజేత**

**కొడంగల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్:**



గ్రామ వ్యవసాయ సహాయకుల పని భారం తగ్గించాలని ఒక ఏ ఈ ఓ కు ఐదు నుంచి పది గ్రామాల బాధ్యత తలకు మించిన భారంగా ఉందని ఏ ఈ ఓల సంఘం జిల్లా అధ్యక్షులు ఐజాక్ హెరాల్డ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ లు అన్నారు. వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డికి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు పని భారంతో అధిక ఒత్తిడికి గురవుతున్నామన్నారు. గత ఏడు సంవత్సరాలుగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కరించడం లేదన్నారు .ప్రస్తుతం రాష్ట్రంలో 6 నుంచి 10 గ్రామాలకు 6500 ఎకరాల నుంచి 9000 ఎకరాల వరకు సాగుభూమి ఒక్కో ఏఈఓ చూడడం భారంగా మారిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా , పీఎం కిసాన్, పంట నమోదు ,పంట నష్టం సర్వే , పంటకోత ప్రయోగాలు , పంట కొనుగోలు కేంద్రాలు, రైతు నేస్తం కార్యక్రమాలు, రైతులకు అవగాహన సదస్సులు 49 రకాల పనులను అప్పగిస్తుందన్నారు. రెగ్యులర్ విధులు కాకుండా ప్రభుత్వం వివిధ ఇతర శాఖలలో చేపడుతున్న కార్యక్రమాలను అమలుపరచటంలో సమయానుసారంగా ప్రత్యేక అధికారులుగా ఏఈఓ సేవలను అందిస్తూ తలకు మించిన భారాన్ని మోస్తున్నామన్నారు. ఇంత పని ఒత్తిడిని తట్టుకోలేక చాలామంది ఏఈవోలు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని వారి గోడుని విన్నవించుకున్నే నాథుడే లేరన్నారు .పంట నమోదు కోసం మొబైల్ ఫోన్ సమకూర్చాలన్నారు. రైతు వేదికల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ సెక్రటరీ మశ్చందర్ కోశాధికారి వంశీకృష్ణ. జిల్లాలో అన్ని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసమే ఆరుగ్యారెంటీలు





**-కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ**

**-అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు**

**-తాండూర్ ఎమ్మెల్యే బిఎంఆర్**

**తాండూర్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :-**

పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అర్హులైన పేదల అందరికీ అందిస్తామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు తాండూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా అందించే పథకంలో భాగంగా రూ.500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పొందుతున్న లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు మండలానికి సంబందించి 32 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించామని చెప్పారు. అలాగే కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్న మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మహాలక్ష్మి పథకంతో పాటు ఉచిత బస్సు సౌకర్యం సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అందజేస్తున్నమన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, తహసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు ఉన్నారు.

# స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



**- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు**

**- జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు**

**- విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీడీవో ఎంఈఓ**

**చేవెళ్ల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

స్వచ్ఛ గ్రామాల లక్ష్యంగా స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంపీడీవో హిమబిందు ఎంఈఓ అక్బర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులకు పారిశుద్ధ్య నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉద్దేశంతోనే స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. స్వచ్ఛ గ్రామాల లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో ఎంఈఓ పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





## రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జల మహేష్



(ప్రజా జ్యోతి సెప్టెంబర్21/ తలకొండపల్లి)

తలకొండపల్లి మండల పరిధి చీపునుంతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జల మహేష్ శనివారం నాడు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జిలి లిదామోదర రాజనర్సింహ వారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జల మహేష్ కల్వకుర్తి నియోజకవర్గ తలకొండపల్లి గ్రామాల అభివృద్ధికి పల్లె దావకానలు లెక్క ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఒక గవర్నమెంట్ దవాఖాన సహకరించినట్లయితే మా గ్రామాల ప్రజలు మీకు ఎప్పుడు రుణపడి ఉంటారని గుజ్జల మహేష్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో తెలిపారు ఎంబడే స్పందించి మీ గ్రామాల అభివృద్ధికి నా వంతు సహకారం ఖచ్చితంగా ఉంటుందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల మాజీ అధ్యక్షులు గుజ్జల మహేష్,బత్తుల మల్లేష్ గౌడ్,చినుకుంట్ల జంగయ్య,వారితోపాటు తదితరులు.

# కొండ బాపుజికి ఘన నివాళులు అర్పించిన

**-ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**




ప్రజాజ్యోతి/పటాన్ చెరు (సెప్టెంబర్21)

స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి పురస్కరించుకుని పటాన్ చెరు ప్రయాణ ప్రాంగణం ఆవరణలో ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లను వెంటనే తొలగించండి



కేశంపేట సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి)

కేశంపేట మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నీ బోగసు ఓట్లను తొలగించాలనీ మండల బిజెపి అధ్యక్షులు రొల్ల రఘురాములగౌడ్ బిజెపి సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి ఓ బి సి మోర్చా అధ్యక్షుడు ఉడుత హరికృష్ణ కలిసి ఎమ్మార్వో ఆజాం అలీ గారికి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు బిజెపి పార్టీ మండలం అధ్యక్షులు రొల్ల రఘురాం గౌడ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామపంచాయతీలో ఓట్ల జాబితా పరిశీలించి బోగస్ ఓట్లను ఏరివేయాలని ఆయన ఎమ్మార్వోను ఎంపీడీవోను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 9 ,10 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపులు

-29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ ప్రకటన

-2025 జనవరి 1 కి 18 సంవత్సరాల నిండే వారందరూ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి , సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-



అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించడం జరుగుతుందని, దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు.తుది ఓటరు జాబితా ప్రకటన కోసం బిఎల్వోలు ఇంటింటి సర్వే కార్యక్రమం ఈనెల 26 లోగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. డ్రాఫ్ట్ రోల్ ప్రకటనలో తప్పులు లేకుండా జాబితా ప్రకటించేల బిఎల్వోలు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు. డ్రాఫ్ట్ రోల్ లో తప్పులు లేకుండా తుది ఓటరు జాబితా ప్రకటన సులువు అవుతుందన్నారు. నవంబర్ 9,10 తేదీలలో బిఎల్ఓ లు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులలో 2025 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరిని ఓటరుగా నమోదు చేసుకొని ఉన్నట్లు తెలిపారు. ఈ క్యాంపులలో ఫారం 6, 7 ,8 అందుబాటులో ఉంటాయన్నారు నూతన ఓటర్ నమోదుకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాజకీయ పార్టీల నాయకులు మహిళా సంఘాల సభ్యులతో ఓటర్ నమోదుపై విస్తృత ప్రధాన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# దైవంతో చెలగాటం వద్దు

-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

-తిరుపతి లడ్డూ వివాదంపై "ఎమ్మెల్యే శంకర్" వ్యాఖ్యలు

-వినాశకాలే విపరీత బుద్ధి అంటూ లడ్డు వివాదంపై అభిప్రాయం



నందిగామ, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):

ఈ ప్రపంచంలోనే అత్యంత భక్తి, ప్రపత్తులతో కొలిచే కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు పదార్థాలతో తయారు చేసిన కల్తీ నెయ్యి వ్యవహారం ఎంతో బాధాకరమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి స్వామి వారి ప్రసాదమైన లడ్డు తయారీకి సంబంధించి వివాదం ఏర్పడడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి ప్రసాదాన్ని కోట్లాదిమంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడం సరికాదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రతి ఒక్కరు పూజిస్తారని తిరుపతి లడ్డు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని పేర్కొన్నారు. అలాంటి లడ్డూను కల్తీ చేసి భక్తులకు విక్రయించడం ఎంత మాత్రం క్షమార్హం కాదని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే ఎవరు బాగుపడరని, వినాశకాలే విపరీత బుద్ధి అని, బహుశా అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్పి అధినేత వైయస్ జగన్ భారీ మూల్యం చెల్లించుకున్నారని 151 సీట్లకు గాను కేవలం 11 సీట్లు మాత్రమే అపార్టీ కి వచ్చాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజకీయాలు, వ్యాపారాలు, కాంట్రాక్టులు ఇవి నిత్య కృత్యమేనని సహజ సిద్ధమేనని కానీ దేవుడితో రాజకీయాలు దేవుడిపై కాంట్రాక్టులు వ్యాపారాలు చేస్తే సర్వనాశనం కాక తప్పదని హెచ్చరించారు. తిరుపతి వ్యవహారంలో తలెత్తిన ఈ వివాదం ఒక భక్తుడిగా తనను కూడా ఎంతో కలచివేసిందని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. ఇలాంటి తప్పుడు పద్ధతులపై సంబంధిత ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర రెడ్డితో పెట్టుకుంటే ఎవరూ బాగుపడాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ







- పాఠశాలకు చేయూతనిస్తున్న గణపురం శేఖర్ ను అభినందించిన మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా

చేవెళ్ల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):

ప్రభుత్వ పాఠశాలకు గణపురం శేఖర్ చేయూతనివ్వడం అభినందనీయమని గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా అన్నారు. శనివారం చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు వాటర్ ఫిల్టర్ మిషన్ ను తన తండ్రి బాలయ్య చేతిలో మీదుగా పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులకు పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తున్న శేఖర్ ను అభినందించారు. గతంలో కూడా పాఠశాలకు వాల్ బోర్డ్ వాటర్ డబ్బులను అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని కోరారు. పాఠశాల అభివృద్ధి కొరకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. గణపురం శేఖర్ ను తన తండ్రి బాలయ్యను మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా శాలువాతో సన్మానించారు. వాటర్ ఫిల్టర్ మిషిన్ ను అందించిన శేఖర్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మల్లేష్, తెలుగు అంజయ్య, దర్శన్, రాములు, యాదయ్య, రామస్వామి గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవుని ఎర్రవల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి
- డాక్టర్ విమలాకర్ రెడ్డి

చేవెళ్ల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):

దేవుని ఎర్రవల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విమలాకర్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... (ఆదివారం) ఇప్పా ఫౌండేషన్ కిమ్స్ ఫౌండేషన్ తో కలిసి ఉచిత జి ఐ(జీర్ణ వ్యవస్థ) క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 22 ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ శివారులో గల ఎస్ఎల్వి కన్వెన్షన్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత స్క్రీనింగ్ శిబిరంలో స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. స్క్రీనింగ్ చేయించుకునేవారు కాళీ కడుపుతో రావాలని సూచించారు. ఈ శిబిరంలో యూజీఐ ఎండోస్కోపి, అల్ట్రాసౌండ్ అబ్డోమెన్, సిగ్మా డిస్కోపి, ప్రాక్టోస్కోపి, ఈసీజీ, 24-ఎకో, ఎక్స్-రే, సిబిపి, లివర్ పంక్షన్ టెస్ట్, సిరమ్ క్రియాటినిన్, ఆర్బిఎస్, హెచివి తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పీర్జాదిగూడలో రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్





**ఉప్పల్ 21( ప్రాజాజ్యోతి ప్రతినిధి )**

బీజేపీ సిద్ధాంతకర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ, మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజులు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ మధ్యలో వస్తున్నాయి. రక్తదాన శిబిరాలు, హెల్త్ క్యాంపులు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి అందులో మన దగ్గర కూడా గొప్పగా నిర్వహిస్తున్న నాయకత్వానికి, డాక్టర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.పర్వతాపూర్ గ్రామం, పీర్జాదిగూడ ప్రజలు నన్ను గొప్పగా ఆదరించి, మెజార్టీ ఇచ్చినందుకు చాలా సంతోషం. మీ అందరికి కృతజ్ఞతలు. పీర్జాదిగూడలో ఆరు బూత్ లు ఉన్నాయి. పదివేల మంది జనాభా ఉన్నారు. అందులో ఐదు శాతం మంది మాత్రమే పార్టీల పరంగా ఉంటారు మిగతా వారంతా కూడా న్యూట్రల్ గా ఉండే ఆస్కారం ఉంది కాబట్టి మీరు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించాలని కోరుతున్నాను. వేరే పార్టీలో ఎక్కడా కూడా ఇంతమంది మహిళలు పాల్గొనరు, అతి ఎక్కువ మంది పాల్గొనే పార్టీ భారతీయ జనతా పార్టీ. సభ్యత్వంలో 10 , 20 శాతమ్ కాదు సగభాగం మీదే కాబట్టి మీరే బ్రహ్మాండంగా చేయడానికి ఆస్కారం ఉంది. ప్రతి కుటుంబం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాను. మొత్తం తెలంగాణ గడ్డమీద ఎవరి ఎక్కువ సభ్యత్వాలు చేశారంటే మల్కాజిగిరి పార్లమెంట్ అని చూపించాలి. దీన్ని టార్గెట్ గా పెట్టుకొని పని చేయాలని కోరుతున్నాను. దీనికోసం మీరు ఎక్కడికి రమ్మన్నా వస్తానని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, కార్పొరేటర్ పవన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, కౌన్సిలర్ మహేష్, బైక్యా నాయక్, అనిల్ రెడ్డి, శ్రీ సుధా, రాణి సుధాకర్, గీతారావు, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ఎన్నిక

**– మార్కెట్ కమిటీ చైర్మన్ గా పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు**

**– స్థానిక ఎమ్మెల్యేను సన్మానించిన పాలకవర్గం**

**చేవెళ్ల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ 12 మంది సభ్యులతో నూతన పాలక వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ గా బేగరి రాములు నియమితులయ్యారు. డైరెక్టర్లుగా పడాల లలిత రాములు, తీగ యాదిరెడ్డి, ఎన్. మల్లేష్, బాలయ్య, కొజ్జెంకి సత్యనారాయణ, జనార్ధన్, వెంకటరెడ్డి, మహమ్మద్ అనీఫ్, నరేందర్, సుదర్శన్, కృష్ణారెడ్డి, యాదయ్య నియమితులయ్యారు. నూతన మార్కెట్ కమిటీ పాలక మండలి సభ్యులు శనివారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపీడీవో

**సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోనీ లే మామిడి కోనాయిపల్లి చౌలపల్లి బోదినంపల్లి నిర్ద వెళ్లి గ్రామపంచాయతీలలో ని పోలింగ్ స్టేషన్లను పరిశీలించినట్లు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం పి ఓ కృష్ణయ్య అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



## శ్రమదానంతో మోడల్ కాలనీలో ముళ్ల పొదలు తొలగించిన యువ నాయకులు



**కల్హేర్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం లోని మార్డి గ్రామంలో మోడల్ కాలనీలో ముళ్ల పొదలు తొలగింపు పనులు ప్రారంభించారు. కొన్ని సంవత్సరాల క్రితం కొంతమంది బీద దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి చొరవతో స్థలాలు అప్పగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, సంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు గ్రామ ప్రజలు దళిత నాయకులు దళితులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స

**-ఆరుగురు ఆర్థోపెడిక్ సర్జన్లకు శిక్షణ, ఫెలోషిప్‌లు**




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

కిమ్స్ హాస్పిటల్ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సెంటర్(ఏఆర్సీ)లో విజయవంతంగా 300 ఫుల్లీ ఆటోమేటెడ్ రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు పూర్తి చేసినట్లు కిమ్స్ చీఫ్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ అన్నే సాయిలక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఏపీల్లో మొట్ట మొదటి సారిగా ఏర్పాటు చేసిన ఈ ఏఆర్సీలో శస్త్ర చికిత్సల ద్వారా రోగులకు సత్ఫలితాలు రావడం, తక్కువ సమయంలో కోలుకోవడంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పినట్లు అయిందన్నారు. కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ, డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు, సీఈఓ డాక్టర్ అభినయ్ బొల్లినేని దూరదృష్టితోనే ఇన్ని విజయాలు సాధ్యమైనట్లు చెప్పారు. తొలి బ్యాచ్‌లో ఆరుగురు వైద్యులు 6 నెలల ఫెలోషిప్ పూర్తిచేసి, పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినట్లు చెప్పారు.

# అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ర్యాలీ

-ప్రాముఖులకు గ్లోబల్ పీస్ అవార్డు-2024 ప్రధానం




హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :

శాంతి మత సామరస్యానికి ప్రతీకైన పాతబస్తీ హైదరాబాద్ అందరికీ ఆదర్శమని తెలంగాణ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. శనివారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షతన, శారద జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమెరికా నుండి విచ్చేసిన అమీర్ పీస్ ఫౌండేషన్ చైర్మన్ ఫరూక్ అలీ ఖాన్ ప్రశాంగించారు. సీనియర్ జర్నలిస్టులైన పిల్లి రాంచందర్, వింజమూరి వెంకటాచారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ గోగుల మంద స్వరూపారాణి, ఓయూ పర్యావరణ విభాగం అసిస్టెంట్ ప్రొ.డా. సయీద అజీమున్నిసా లకు గ్లోబల్ పీస్ అవార్డు-24ను డాక్టర్ బండ ప్రకాష్ శాలువా, పూలమాల, జ్ఞాపకతో సన్మానించి అందజేశారు. శారద విద్యాలయ డిగ్రీ, పీజీ ప్రిన్సిపాల్ సాంబ లలిత, జూ.కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మావతి, సీమ, వేణు, ఉదయ్, పాతబస్తీ టిసిసి అధ్యక్షులు ఎస్.రామకృష్ణ శాస్త్రి, కాంగ్రెస్ నాయకులు కాశముని శ్యాం రావు ముదిరాజ్, ముత్యం యాదవ, అశం శంకరచారి పాల్గొని ప్రసంగించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

-హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. చిన్న పిల్లల విద్యారంగంలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన సఫారీ కిడ్ ప్రీస్కూల్ అండ్ డేకేర్ బంజారాహిల్స్ లో తన రెండో కేంద్రాన్ని అసదుద్దీన్ ఒవైసీ శనివారం సఫారీ కిడ్ ఇండియా ఛైర్మన్ జితేంద్ర కర్సన్ తో కలసి ప్రారంభించారు. అనంతరం జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ భారత దేశం అంతటా ప్రపంచ స్థాయి పిల్లల విద్యను అందించాలనే సఫారీ కిడ్ మిషన్ లో ఈ విస్తరణ ఒక భాగం అన్నారు. 2005లో సిలికాన్ వ్యాలీలో స్థాపించిన సఫారీ కిడ్ అమెరికా, కెనడాతో పాటు భారత దేశంలో 50కి పైగా కేంద్రాలను కలిగి ఉందన్నారు.

# ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి




-ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత తహసీల్దారులది
-నవంబర్ 9, 10 తేదీలలో ప్రత్యేకత ఎస్ఎస్ఆర్ క్యాంపులు.
-2025 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండే వారందరూ ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి
-అక్టోబర్ 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటన
-కలెక్టరేట్లో అధికారులతో కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ధరణి, ఓటరు ఇంటింటి సర్వే , ఎల్ఆర్ఎస్, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ధరణి ఫైళ్లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో హెచ్ఎండిఏ పరిధిలో గుర్తించిన చెరువుల మ్యాపులను సిద్ధం చేయాలి కంచెలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలన్నారు.జిల్లాలో పిహెచ్సి సెంటర్లు ఏర్పాటుకు, విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలో ఐ హెచ్ ఎస్ 100% పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మండలాల్లో జరిగే సంతల్లో సామూహిక టాయిలెట్స్ కు అవసరమైన తల సేకరణకు ప్రతిపాదనని సిద్ధం చేయాలన్నారు. అధికారులు గ్రామాలు లో పర్యటించి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తేనే సమస్యలు తగ్గుతాయని అన్నారు. మళ్లీ అధిక వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఓటరు జాబితా ఇంటింటి సర్వే నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు ఈనెల 26వ తేదీలోగా 100% సర్వే పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎస్ ఎస్ ఆర్ 20 25 లో భాగంగా ఓటర్ జాబితా సవరణ కోసం కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ నమోదు ఓటర్ జాబితా సవరణ ఇంటింటి సర్వే పోలింగ్ స్టేషన్ల నిర్వహణ ఏర్పాట్లు ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు దాఖలైన దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలలో నియోజకవర్గాల వారీగా ప్రగతిని సమీక్షిస్తూ ఆర్డీవోలకు,తహసిల్దారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఇంటింటి సర్వేకు ఈనెల 26 నాటితో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంటింటి సర్వే ను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా 100% పూర్తయ్యాలా క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు, బిఎల్ఓ లను పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో బిఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి జాబితాను సరిచేయాలని,మరణించిన వారి పేర్లు తొలగించాలని, పేర్లు చిరునామాలు వంటివి ఏవైనా మార్పులు ఉంటే పక్కాగా నమోదు చేయాలని బి ఎల్ వోలు ఈ మార్పులు చేర్పులను ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని సూచించారు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీల జరపాలన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసే సమయానికి ఓటరు సవరణ జాబితా సమగ్రంగా రూపొందించబడితే తదుపరి అభ్యంతరాల కు అంతగా ఆస్కారం ఉండదు అన్నారు. ప్రతి ఓటరుకు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో తన ఓటుహక్కు ఉందో అనే వివరాలు తెలిసే విధంగా బి ఎల్ వో లు సూపర్వైజర్లు అవగాహన కల్పించి ఓటర్లలో చైతన్యం పెంపొందించేందుకు స్విప్ ఆక్టివిటీస్ ద్వారా విద్యాసంస్థలు సామాజిక మాధ్యమాలు బస్టాండ్లు రద్దీ ప్రదేశాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు . ఇంటింటి సర్వేకు వెళ్లిన సమయంలో ఎస్ఎస్ఆర్ 20 25 ఓటర్ జాబితాలో ఫోటో చిరునామా సరిగా ఉందా లేదా అన్నది ఒకటికి రెండు సార్లు



సరిచూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగు దొడ్లు,విద్యుత్ ప్రహరీ గోడ తదితర వసతులు సరిగా ఉన్నాయా లేదా అన్న విషయాన్ని ముందుగానే పరిశీలించుకోవాలని అధికారులకు సూచించారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాల అధికారులు సన్నద్ధమై ఉండాలన్నారు బూతు స్థాయి అధికారులు సూపర్వైజర్లు ఎన్నికల విభాగం సంబంధించిన రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు షెడ్యూల్ ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా కార్యకలాపాలు నిర్వహించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ నవంబర్ 9,10 తేదీలలో ప్రత్యేక క్యాంపులను బిఎల్వోలు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ లిస్ట్ లతో సిద్ధంగా ఉండి క్యాంపులు నిర్వహించాలన్నారు ఓటర్ లిస్ట్ ను పరిశీలించి ఫారం నెంబర్ 6, 7,8 లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు 20 25 జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వచ్చే వారందరికీ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు ఎందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం తీసుకోవాలని బిఎల్వోలకు ఆదేశించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు అర్హులైన వారు ఆన్లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు ఈనెల 29న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 29 నుండి నవంబర్ 28వ తేదీ లోపం రెండు పర్యాయాలు పోలింగ్ బూత్ స్థాయిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందన్నారు డ్రాఫ్ట్ రోల్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్పెషల్ క్యాంపెయిన్స్ సందర్భంగా దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి సవరించడం జరుగుతుందన్నారు. తాసిల్దార్ లో తమకు వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయాలన్నారు ఎక్కడైనా ప్రభుత్వ భూములు అన్యాకుమార్తమైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సంరక్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్ , మాధురి సంబంధిత జిల్లా అధికారులు,జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు.

# వివోఏల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షురాలు మర్పల్లి మాధవి
- గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్
- యునియన్ సమావేశంలో పాల్గొన్న మండల విఓఏలు




యాచారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):

వివోఏల సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని వివోఏల యూనియన్ నాయకులు పేర్కొన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం షాద్నగర్లో నిర్వహించిన వివోఏల యూనియన్ సమావేశంలో మండలం నుంచి పలువురు వివోఏలు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు మర్పల్లి మాధవి, గౌరవాధ్యక్షులు రూప్ సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి మచ్చేందర్ ఇతరులు హాజరై వివోలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. మొదట వివోఏల యూనియన్ పటిష్టత, వారి సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళ తరబడిగా పనిచేస్తున్న వివోఏల సమస్యల పట్ల ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. వివోఏలు చాలీచాలని వేతనాలతో అరకొర సౌకర్యాలతో పనిచేస్తున్నారని వారి న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. వివోఏలకు కనీస వేతనం, ఇన్సూరెన్స్ సౌకర్యం, డ్రెస్ కోడ్ ఇవ్వడం, ప్రభుత్వం నుండి రావాల్సిన 3 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వడంతో పాటు గ్రేడింగ్ విధానం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెలి రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, ప్రధాన కార్యదర్శి అరుణ, డివిజన్ అధ్యక్షులు శంకర్ జిల్లాలోని అన్ని మండలాల వివో ఏలు పాల్గొనడం జరిగింది.

# ముద్దయిపేట గ్రామంలో ఘనంగా వినాయకుడు నిమజ్జల కార్యక్రమం





పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్21

**ముద్దు పెట్టి గ్రామంలో**యూత్ ఆధ్వర్యంలో వినాయకునికి ఈరోజు అనగా శనివారం నాడు అట్టి గణపతిని ఘనంగా నిమజ్జనానికి బయలుదేరారు దాంతో కలిసివాసులు కోలాటాలతో నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా స్వామివారిని శోభయాత్రకు తరలించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కోలాటాలు ఆడుతూ భారీ ఎత్తున బాలశించాలు కాలుస్తూ అట్టి వినాయకుని శోభాయాత్రకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వివేకానంద యూత్ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా ముఖ్యంగా చిన్నారులు పలువురకాల నృత్యాలు చేస్తూ ప్రజలకు ఆకర్షింప చేశారు దీంతో మహిళలు అధిక సంతోషం వ్యక్తం చేశారు దీంతో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథునికి తుది వీడుకోలు పలికారు దీంతో ఈ శోభాయాత్ర అంగరంగ జరిగింది ఇట్టి గణపతి విగ్రహానికి సింగూరు ప్రాజెక్టు వద్ద నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సభ్యులు భారీ ఎత్తున పాల్గొని అట్టి బాలి గణపతిని అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు నిమజ్జంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుల్కల్ పోలీసులు బారీ బందోబస్తు నిర్వహించారు దీంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది ఈ కార్యక్రమంలో. ప్రత్యేక ఆహ్వానితులుగా పుల్కల్ ఎస్సై క్రాంతి పాటిల్ వినాయక సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది కిట్టు రిపోర్టర్ ఘనంగా సన్మానం కూడా చేయడం జరిగింది యూత్ సభ్యులు శ్రీకాంత్ గట్ల సురేష్ మనోజ్ ప్రశాంత్ ప్రశాంత్ నర్సింలు శ్రీరామ్ కోటి అశోక్ కృష్ణ సాయి శ్రీకాంత్ సంగమేశ్వర్ శ్రీశైలం నాగరాజు మన్మధ రాజు సుధాకర్ ప్రవీణ్ రామ్ చందర్ ఈశ్వర్ గౌడ్ పూజారి.శంకర్. పాల్గొన్నారు..

# గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా సిహెచ్ భాస్కర్ చారి

అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)



గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గండి చెరువు గ్రామానికి చెందిన సిహెచ్ భాస్కర్ చారిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రెండు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ,ప్రస్తుత ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆప్తమిత్రుడు గా నమ్మిన బంటుగా విధేయుడుగా ఉంటూ ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులుగా ఉన్న యువ నాయకులు భాస్కర్ చారి ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన మల్లారెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం ఆయన ఎంతగానో కృషి చేసారు.కాంగ్రెస్ పార్టీకి విశ్వాసపాత్రుడు గా ఉంటూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మల్లారెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం కృషి చేసిన భాస్కర్ చారి సేవలను గుర్తించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులతో రాష్ట్రం లోనే అతి పెద్ద పండ్ల మార్కెట్ గా పేరున్న గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కు వైస్ చైర్మెన్ గా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ చారి మాట్లాడుతూ గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గా తనను నియమించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అందుకు సహకరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు అప్పగించి బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానన్నారు.భాస్కర్ చారి నియామకం పట్ల ఇబ్రహీంపట్నం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఫలితం ఆశించకుండా పార్టీ కోసం కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అందుకు భాస్కర్ చారి ఉదాహరణ అన్నారు.

# ఏపీ వరద బాధితులకు ఫెనామ్ రూ.20 లక్షల సాయం




హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :

ఇటీవల ఏపీలో వరదల వల్ల ప్రభావితమైన బాధితులకు సహాయార్థం ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్పీరియన్స్లో అంతర్జాతీయ అగ్రగామి అయిన ఫెనామ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి రూ.20 లక్షల చెక్కును అందజేసింది. ఈ సందర్భంగా ఫెనామ్ సంస్థ ప్రతినిధులు మహే బాయిరెడ్డి, హరి బాయిరెడ్డి మాట్లాడుతూ ఈ కష్ట సమయాల్లో వరద బాధితులకు అవసరమైన సహాయం, వనరులను అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివ ఆకెళ్ల, ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీధర్ చిలుకూరి, హెచ్ఆర్ అండ్ టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సత్య బొలిశెట్టి పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వం సాధారణ కార్యక్రమాం



సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి

బిజెపి సభ్యత్వం సాధారణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.గొంగళూరు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి అసెంబ్లీ కన్వీనర్ మటన్ చంద్రశేఖర్ పుల్కల్ భారీ ఎత్తున సభ్యత కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చారు జయరాం రెడ్డి మండల అధ్యక్షుడు కుమ్మరి పాండరి వెంకట నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు ఇంటింటికి తిరుగుతూ సభ్యత నమోదు చేయించడం జరిగింద.



# టీటీడీ చైర్మన్ గా ఎన్ .వి రమణ



ఉప్పల్ 21 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

తిరుమలలో లడ్డూపై ప్రపంచవ్యాప్తంగా వివాదం నెలకొంది. తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ జరిగిందన్న ప్రచారం ప్రపంచవ్యాప్తంగా దుమారం రేపింది.పవిత్రమైన లడ్డూ తయారీలో స్వచ్ఛమైన ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ చైర్మన్ పదవి గత కొంత కాలంగా ఖాళీగా ఉంది. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో వైసీపీ నేత తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. టీటీడీ చైర్మన్ పదవిని భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బీజేపీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే టీటీడీపై పలు అనుమానాలు నెలకొన్న నేపథ్యంలో అత్యంత కీలకమైన, ప్రతిష్ఠాత్మక పదవి కావడం వల్ల చైర్మన్ ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. తొలుత ఈ పదవికి నాగబాబును అనుకున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా చేసిన జస్టిస్ ఎన్.వి.రమణను నియమించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కీలకమైన ఈ పోస్టుకు ఎన్.వి.రమణ పేరును ఖరారు చేయనున్నారని సమాచారం. ప్రస్తుతం ఎన్.వి.రమణ, బి.ఆర్.నాయుడు పేర్లే వినిపిస్తున్నాయి. ఇందులో ఒకరిని టీటీడీ చైర్మన్‌గాచే చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చంద్రబాబు ప్రాధాన్యత మాత్రం ఎన్.వి.రమణకే ఉన్నట్లు తెలుస్తోంది. వరుస వివాదాల నేపథ్యంలో ఎన్.వి.రమణను నియమించి టీటీడీని గాడిలో పెట్టాలని చంద్రబాబు భావిస్తున్నారని తెలియవచ్చింది

## ఏ ఎస్ రావు నగర్ వినాయక నిమజ్జనం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ 21 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఏ ఎస్ రావు నగర్ లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గణేష్ నవ రాత్రుల సందర్భంగా ప్రశాంత్ నగర్ హైటెన్షన్ లైన్ దెగ్గర నియో ఫ్రెండ్స్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన చేసినా మహా గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మందముల పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు షణ్ముఖ్ ,విజయ్ భూపతి ,మనోజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజి రెడ్డి ,ప్రసాద్ ,విట్టల్ ,భూపాల్ రెడ్డి ,పవన్ మల్ రెడ్డి ,నర్సింహా ,బాబు ,శివ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధనే కొండా లక్ష్మణ్ బాపూజీకిచ్చే నివాళి

-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :

సామాజిక తెలంగాణ సాధనే కొండా లక్ష్మణ్ బాపూజీకి మనమిచ్చే ఘన నివాళి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు శనివారం మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన నిఖార్సయిన తెలంగాణ వాది, స్వాతంత్ర సమరయోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన వివిధ పార్టీల ప్రముఖులు, ఉద్యమకారులు, బాపూజీ అనుయాయులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళ్ళర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన బాపూజీ ఆశయాలకు విరుద్ధంగా కొనసాగుతుందని పలువురు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ సబ్బండ వర్గాలు సౌఖ్యంగా జీవించడానికి తన స్వగృహమైన జలదృశ్యాన్ని తెరాస పార్టీ ఆవిర్భావానికి అంకితమివ్వడం బాపూజీ దార్శనికతను, ధైర్యాన్ని ప్రతిభింభిస్తున్నదని అన్నారు. కానీ నేడు తెలంగాణ ఆవిర్భావం తరువాత సామాజిక పరిస్థితులు అందుకు భిన్నంగా కొనసాగుతున్నాయని, మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో బడుగు బలహీన వర్గాలు తీవ్రంగా అణచివేయ బడుతున్నాయని పేర్కొన్నారు. నియామకాలు లేక తెలంగాణ యువత అల్లాడుతూ మద్యపానానికి, మత్తు పదార్థాలకు బానిసలవుతుంటే అగ్ర వర్ణాల కుటుంబాలకు మాత్రం నిండుకుండలా కొలువులు అందుతున్నాయన్నారు. ఈ తరుణంలో తెలంగాణ పౌర సమాజం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ విద్య, వైద్యం, సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలు ప్రజలందరికీ సమాన నిష్పత్తిలో లభించినప్పుడే సంపూర్ణ తెలంగాణ సాకారం అవుతుందన్న బాపూజీ అంతరంగాన్ని ప్రభుత్వం గుర్తెరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, విద్యార్థి నాయకుడు రామకృష్ణ, జిల్లపల్లి అంజి, సతీష్, మురళి, కృష్ణ, సురేష్, పండరినాథ్, శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్, సూర్యనారాయణ, జానయ్య, ఎల్లయ్య పలువురు పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

# చేతివాటం ప్రదర్శిస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్స్

-పక్కదారి పడుతున్న గ్యాస్ సిలిండర్స్.

-డెలివరీ సమయంలో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం.

-గ్యాస్ సిలిండర్ బుక్ చేసి పది రోజులు దాటిన డెలివరీ చేయని వైనం.

-సమస్యను విన్నవించుకుందామని గ్యాస్ వినియోగదారులు కాల్ చేస్తే లిఫ్ట్ చేయని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది.



ఎల్బీనగర్ ప్రతినిధి:

ఉదయం లేచింది మొదలు రాత్రి నిద్రించే వరకు ప్రతి ఇంటి గృహిణికి గ్యాస్ సిలిండర్ తో ఉండే అవినాభావ సంబంధం ఎంతో.గ్యాస్ సిలిండర్ వినియోగ దారుడు గ్యాస్ సిలిండర్ కోసం ఆన్లైన్ లో బుక్ చేస్తే గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్ సిలిండర్ ను ఇంటికి సకాలంలో డెలివరీ చేయవలసి ఉంటుంది.ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ కోసం ఆన్లైన్ లో బుక్ చేస్తే సకాలంలో గ్యాస్ సిలిండర్ అందించవలసిన గ్యాస్ డెలివరీ బాయ్స్ బ్లాక్ లో అమ్ముకొని డబ్బులు సొమ్ము చేసుకుంటూ గ్యాస్ బుక్ చేసిన వినియోగదారులకు తీరికగా డెలివరీ చేస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.ఇటీవల హయత్ నగర్ లోని ఓ గ్యాస్ ఏజెన్సీలో కస్టమర్ గా ఉన్న ఓ వ్యక్తి గ్యాస్ బుక్ చేసుకోవడం జరిగింది.మూడు నాలుగు రోజుల అనంతరం గ్యాస్ సిలిండర్ రాకపోయినా తమకు గ్యాస్ డెలివరీ చేసినట్లుగా సెల్ ఫోన్ కు మెసేజ్ రావడంతో ఆశ్చర్యపోయిన సదరు కస్టమర్ గ్యాస్ డెలివరీ బాయ్ కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు.విషయం తెలుసుకుందామని సదరు గ్యాస్ ఏజెన్సీకి వెళ్లిన కస్టమర్ ఏజెన్సీ సిబ్బందిని అడిగితే మీకు అప్పుడే గ్యాస్ సిలిండర్ డెలివరీ అయింది అంటూ చావు కబురు చల్లగా చెప్పినట్లు చెప్పడంతో నోరు వెళ్లబెట్టడం కస్టమర్ వంతయ్యింది.తమకు గ్యాస్ డెలివరీ చేయకముందే ఎలా మెసేజ్ వస్తుందని సదరు గ్యాస్ డెలివరీ బాయ్ తమకు రావలసిన గ్యాస్ సిలిండర్ బ్లాక్ లో అమ్ముకుంటున్నాడనే అనుమానం తమకుందని ఈ విషయంపై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అడిగితే ఎక్కడ అమ్ముకుంటున్నాడో వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం కోస మెరుపు.ఇంకా కొందరు గ్యాస్ డెలివరీ బాయ్స్ తీరు వేరు గ్యాస్ డెలివరీ చేసే సమయంలో గ్యాస్ బిల్లు ఇవ్వకుండా బిల్లులో ఉన్న ధర కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్నారని,మరికొందరు డెలివరీ బాయ్స్ బిల్లులో ఉన్న ధర కన్నా 50 రూపాయలు అధికంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఇవ్వని పక్షంలో మరొకసారి గ్యాస్ బుక్ చేస్తే సకాలంలో డెలివరీ చేయకుండా తాత్సారం చేస్తూ కస్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్యాస్ డెలివరీలో తమకు ఎదురయ్యే సమస్యలను గ్యాస్ ఏజెన్సీ దృష్టికి తీసుకువెళ్లాలని గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ ల్యాండ్ నెంబర్స్ కు కాల్ చేస్తే కనీసం కాల్ లిఫ్ట్ కూడా చేయడం లేదని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్యాస్ బుక్ చేసిన 15 రోజులకు కూడా గ్యాస్ సిలిండర్ డెలివరీ డెలివరీ చేయడం లేదని,గ్యాస్ సిలిండర్ అయిపోతే తమ కష్టాలు అన్ని ఇన్ని కాదని గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాదాపు అన్ని గ్యాస్ ఏజెన్సీలో ఇదే సమస్య ఉన్నదని సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ డోర్ డెలివరీ సమయంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్యాస్ వినియోగదారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొక్కల పంపిణీతో పర్యావరణం మరింత పదిలం

- పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా
- పిఆర్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత జమ్మి మొక్కల పంపిణీ
- 'నా మొక్క నా శ్వాస' అన్న నినాదంతో మొక్కల పంపిణీ
- జమ్మి మొక్కల పంపిణీతో పలు గ్రామాల్లో ప్రజల హర్షం

యాచారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):

విజయదశమి సమయాన జమ్మి చెట్టు వద్ద గల అపరాజితదేవిని పూజించి శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశిని అర్జునస్య ధనుర్ధారి రామస్య ప్రియదర్శనం అంటూ రాసిన చీటీలను జమ్మి చెట్టు కొమ్మలపై ఉంచడంతో శని నివారణ దోషం జరుగుతుందన్నది ప్రతీతి. ఇంతటి ప్రతీతి కలిగిన జమ్మి చెట్టు దసరా ఉత్సవాల నేపథ్యంలో అందుబాటులో లేని అన్ని గ్రామాలకు పిఆర్జి ఫౌండేషన్ ద్వారా జమ్మి మొక్కలను ఉచితంగా పంపిణీ చేసే ప్రక్రియను చేపట్టింది. ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం ఫౌండేషన్ అధ్యక్షులు పి. రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో నానక్ నగర్, కొత్తపల్లి గ్రామస్తులకు జమ్మి మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ.. చెట్టుని దైవంగా పూజించి కొలుచుకోవడం హైందవ సంస్కృతిలో భాగమన్నారు. సభ్యులు సురేందర్ గుప్తా మాట్లాడుతూ.. ప్రతి మొక్క ఒక ఆక్సిజన్ సిలిండర్ వంటిదని 'నా మొక్క, నా శ్వాస' అన్న నినాదంతో తమ ట్రస్టు ద్వారా



మొక్కల పంపిణీ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. దసరా ఉత్సవాల్లో జమ్మి చెట్టు లేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడకూడదన్న సదుద్దేశంతోనే జమ్మి మొక్కల పంపిణీ చేపట్టామని రవీందర్ పేర్కొన్నారు. దసరా ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు ఎవరైనా వారు మొక్కల అవసరం ఉంటే 9440845114 నెంబర్లలో సంప్రదించాలని రవీందర్ కోరారు. మొక్కల పంపిణీ చేపట్టడం హర్షనీయమని పలు గ్రామాల ప్రజలు ఫౌండేషన్ సేవల్ని అభినందిస్తున్నారు.

# హైదరాబాద్‌లో ప్రారంభించిన మెక్సరోసా సమకాలీన ట్విస్ట్ తో ప్రామాణికమైన మెక్సికన్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):

మెక్సికన్ వంటకాల యొక్క ఆకర్షణీయమైన, ప్రామాణికమైన రుచులను సొగసైన శక్తివంతమైన భోజన అనుభవంతో మిళితం చేసే సరికొత్త కలినరీ గమ్యస్థానం గా మెక్సరోసా శనివారం నగరంలో అధికారికంగా తన తలుపులు తెరిచింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ప్రారంభోత్సవ కార్యక్రమం లో,ప్రతి వంటకాన్ని సమున్నతం చేసే ఆధునిక మలుపుతో సాంప్రదాయ మెక్సికన్ ఆహారం యొక్క గొప్పతనాన్ని వేడుక జరుపుకునే ప్రత్యేకమైన గ్యాస్ట్రోనమిక్ ప్రయాణాన్ని అతిథులకు పరిచయం చేసింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక లీనమయ్యే అనుభూతిని అందించింది, శక్తివంతమైన రంగుల కలయిక, జాగ్రత్తగా ఎంపిక చేసిన సంగీతం,స్టార్ ఆఫ్ ది ఈవినింగ్ గా నిలిచిన మెక్సరోసా యొక్క వినూత్నమైన ఆహ్లాదకరమైన మెనూ ద్వారా ప్రజలను మెక్సికో తీరాలకు తీసుకువెళ్ళింది.మెక్సికన్ సంప్రదాయాల ద్వారా ప్రేరేపించబడిన ఆహ్లాదకరమైన కాక్‌టెయిల్‌ల నుండి తాజా, అధిక-నాణ్యత పదార్థాలు మరియు సమయానుకూలమైన సాంకేతికతలతో రూపొందించిన వంటకాల వరకు, మెక్సరోసా అసమానమైన భోజన అనుభవాన్ని అందజేస్తానని హామీ ఇచ్చింది. రెస్టారెంట్ ప్రారంభం గురించి మెక్సరోసా ప్రతినిధి టి ఆదిత్య రెడ్డి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "మెక్సరోసాను హైదరాబాద్‌కు పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది.మా లక్ష్యం కేవలం భోజనం కంటే ఎక్కువ అందించడమే-మెక్సికో యొక్క గొప్ప రుచులు మరియు శక్తివంతమైన సంస్కృతి ద్వారా ప్రజలను ఒకచోట చేర్చే అనుభవాన్ని మేము



సృష్టించాలనుకుంటున్నాము.ఆహారం నుండి ఆహార్యం వరకు సూక్ష్మ అంశాల పట్ల కూడా అధిక శ్రద్ధ వహించి,అతిథులు శాశ్వతమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోగలరని నిర్ధారిస్తూ ఆలోచనాత్మకంగా రూపొందించబడింది.అని అన్నారు.సృజనాత్మకత,ఆతిథ్యం,సమాజం మరియు పర్యావరణ పరిరక్షణ పై మెక్సరోసా దృష్టి దాని విధానంలో స్పష్టంగా కనిపిస్తుంది. మెక్సికన్ వంటకాల యొక్క ప్రామాణికతకు కట్టుబడి ఉంటూనే దాని మెనూ మరియు పర్యావరణాన్ని ఆవిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దాని సమకాలీన ప్రదర్శన, స్వాగతించే వాతావరణం అసాధారణమైన ఆతిథ్యం పట్ల నిబద్ధతతో,మెక్సరోసా నగరంలో మరెవ్వరూ ఇవ్వలేనట్టి భోజన అనుభవాన్ని అందిస్తుంది.

# చిన్నారుల్లో పౌష్టికాహార లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

శామీర్ పేట్, సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)

పోషణ మాసం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ ప్రాజెక్టు పరిధి శామీర్ పేట్, అలియాబాద్, సెక్టార్ల పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ సీడీపిఓ శారద మాట్లాడుతూ చిన్నారుల్లో, గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి కేంద్రం ప్రభుత్వం పోషణ్ అభియన్ అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారని తెలిపారు.ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, అన్నప్రసన్న, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్



వైజర్లు నాగమణి, రేణుక, సీహెచ్ఓ, ఎమ్ఎల్హెచ్ఓ,అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎమ్,ఆశ, పంచాయతీ కార్యదర్శి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురై 20 మేకలు మృతి

కల్హేర్ 21 సెప్టెంబర్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట మండల పరిధిలో ని నాగధార్ గ్రామంలో పిడుగు పడి 20 మేకలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మేకల కాపరి బాధితుడు దుద్యాల మాణిక్యం తెలిపిన వివరాల ప్రకారం రోజులాగే మేకలు మేయడానికి దగ్గరలోని అడవి ప్రాంతానికి తీసుకెళ్లగా శనివారం సాయంత్రం వర్షం కురుస్తున్న సమయంలో చెట్టు కింద మేకలు ఆపగా పిడుగు పడటంతో 20 మేకలు మృతి చెందాయని తెలిపారు. ఈ సంఘటనతో ఆర్థికంగా కోలుకోలేని స్థితిలో ఉన్నానని తనకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వాపోయాడు. సంఘటన తర్వాత చుట్టుపక్కల గ్రామంలోని ప్రజలు గిరిజన సోదరులు పిడుగుపాటు పడి మరణించిన మేకలను చూసి చలించి పోయారు వెంటనే ప్రభుత్వాధికారులు పశు వైద్య అధికారులు వచ్చి బాధితునికి ప్రభుత్వంతో సహాయ సహకారాలు అందించగలరని కోరుచున్నారు





# అధిక ధర పలికిన గణనాథుడి లడ్డు

-లడ్డును దక్కించుకున్న కదారి శ్రీశైలం



యాచారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):

సింగారంలో ప్రతిష్టించిన గణనాథుడి మండపం వద్ద నిర్వాహకులు నిర్వహించిన గణనాథుడి లడ్డుకు భారీ ధర పలికింది. గణనాథుడి నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో మండల పరిధిలోని సింగారంలో శనివారం ఉత్సవ నిర్వాహకులు గణనాథుడి లడ్డును వేలం వేశారు. వేలంలో అనేకులు పాల్గొనగా.. రూ. 2 లక్షల 22 వేల 2 వందల 22లకు గ్రామానికి చెందిన కదారి శ్రీశైలం లడ్డును దక్కించుకున్నారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ.. లడ్డును కైవసం చేసుకోవడం గణనాథుడి కృపగా భావిస్తున్నామని గణనాథుడి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధుల జమకు డేట్ ఫిక్స్

**ఉప్పల్ 21 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**



తెలంగాణలో రైతుభరోసా నిధుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం.. రైతుభరోసా అములకు కూడా సిద్ధం అయ్యిందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు రైతుల ఖాతాల్లో ఎప్పుడు రైతుభరోసా నిధులు జమ అవుతాయనే చర్చ జరుగుతోంది. కాగా. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతులుకు రైతు భరోసా నిధులు జులైలోనే అందాల్సి ఉంది. కానీ వివిధ కారణాల వల్ల జాప్యమవుతూ వస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. దసరా కానుకగా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సర్కారు యోచిస్తున్నట్టు సమాచారం. అక్టోబర్ 12న దసరా పండగ ఉన్న నేపథ్యంలో అదే రోజున నిధులను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఈ విషయంపై రైతులు చాలా వరకు సంతోషం వ్యక్తం చేస్తున్నా. మార్గదర్శకాలు ఎలా ఉంటాయనే దానిపై ఆందోళన కూడా చెందుతున్నారు. రైతు భరోసా నిధులు అందరికీ ఇవ్వబోము అని గతంలో చాలా సార్లు ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎవరెవరికి నిధులు జమ చేస్తారనేది తెలియాల్సి ఉంది. మరోవైపు చిన్న, సన్నకారు రైతులకే ప్రయోజనం కలిగించేలా కటాఫ్ విధిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. మరి. ఆ కటాఫ్ ఎంత ఉండనుంది? ఎన్ని ఎకరాల భూమి ఉన్న వారికి రైతు భరోసా నిధులు అందుతాయి? అనే విషయాలపై స్పష్టం రావాల్సి ఉంది. ఈ నెలాఖరులోపు స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా కింద పెట్టుబడి సాయంగా రూ.15వేలు ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. మరి పెంచిన డబ్బును ఇస్తారా? లేదా గత ప్రభుత్వం ఇచ్చిన సాయాన్ని కంటిన్యూ చేస్తారా అని ఉత్కంఠ కొనసాగుతోంది.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా డీ సి సి ప్రెసిడెంట్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**



**ఉప్పల్ 21( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఈరోజు మేడ్చల్ డీసీసీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ని నాచారం సీనియర్ నేతలు కలిసి ప్రస్తుత పరిస్థితులను ప్రస్థావించారు మరియు కొత్తగా పార్టీలో చేరే వ్యక్తులగురించి కూడా చర్చించారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తన ఆమోదం లేకుండా, కొత్త సభ్యులను పార్టీలోకి స్వాగతించేది లేదని, కొత్తగా వచ్చి పదవులు ఆశించేవారు పునరాలోచించుకోవాలని హరి వర్ధన్ రెడ్డి ఉద్ఘాటించారు. అంకితభావంతో కూడిన పార్టీ కార్యకర్తలకు తగినా గుర్తింపు అందజేస్తామని భరోసా ఇచ్చారు , ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం అందేలా చూడాలి అని కార్యకర్తలకు ధశ ధీశ నిర్దేయించారు ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, రాంరెడ్డి, రమేష్ గౌడ్, మహేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ చారి, భానుగౌడ్ పాల్గొన్నారు.

## ఉద్దెమర్రి లో జియో నెట్వర్క్ సమస్యలు

**-తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినియోగదారులు**

**శామీర్ పేట్, సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి)**



టెలికాం రంగంలో దిగ్గజం అయిన జియో సంస్థ నెట్వర్క్ రెండు రోజులుగా స్తంభించిపోయింది. మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలో జియో నెట్వర్కు కు సంబంధించి సిగ్నల్ పూర్తిగా కనుమరుగయింది.జియో టవర్ల నుంచి సెల్ ఫోన్లకు పూర్తిగా సిగ్నల్ ఆగిపోయింది. దీంతో జియో ఇంటర్నెట్ సేవల పూర్తిగా స్తంభించి పోవడంతో పాటు కాల్స్ కూడా పనిచేయకపోవడంతో వినియోగదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలేం జరిగిందో తెలియక చాలామంది వినియోగదారులు తికమక పడుతున్నారు. కొంతమంది తమ సెల్ ఫోన్ లోనే సమస్య వచ్చిందేమో అని సర్వీస్ సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. తర్వాత జియో సేవలు అంతటా స్తంభించిపోయాయని తెలుసుకొని ఆందోళన చెందారు.ఇది ఇలా ఉండగా జియో నెలవారి కాల పరిమితి పూర్తయి మళ్లీ రీచార్జ్ చేసుకోవడంలో ఒకటి రెండు రోజులు ఆలస్యం అయితేనే జియో సంస్థ నుంచి గంటకొకసారి ఫోన్ చేసి రీఛార్జ్ చేసుకోవాలంటూ ఇబ్బందులు పెట్టే సంస్థ మరి సేవలు మాత్రం అంతంత మాత్రంగానే అందించడం పట్ల వినియోగదారులు విమర్శలు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి,మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)**





అతివేగంగా కారు డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం పాలైన సంఘటన అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.అబ్దుల్లా పూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం తరమతిపెట్ ఎక్సిట్ వద్ద నల్గొండ నుండి ఇసిఐయల్ వైపు వేగంగా వెళుతున్న (టీఎస్ 08 జెబి5647) ఎర్టిగా కారు అదుపు తప్పి డివైడర్ ఢీకొని పక్కనే ఉన్న గుంతలో పడిపోయింది.అందులో ప్రయాణిస్తున్న హైదరాబాద్ ఈసీఐఎల్ లో నివసిస్తూ రిసెప్షనిస్ట్ గా పని చేస్తున్న సౌపాటి శ్రీవల్లి (23) తీవ్ర గాయాలు చెప్పాలి ఘటన స్థలంలోనే మృతి చెందగా, జవహర్ నగర్ లో నివసిస్తూ జీవో ఈ కంపెనీలో కారు డ్రైవర్ గా పనిచేస్తున్న మేడిశెట్టి శివ, దమ్మాయిగూడా లో నివసిస్తు కార్ డ్రైవర్ గా పని చేస్తున్న స్థానిక అనిల్ తీవ్ర గాయాల పాలయ్యారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, గాయాల పాలైన ఇద్దరినీ చికిత్స నిమిత్తం 108 లో ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు అబ్దుల్లాపూర్ మెట్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



**కల్హేర్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో శనివారం కల్హేర్. , నాగాల్గిద్ద, మనూర్ నారాయణఖేడ్ నిజాంపేట్ మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య శ్రీని ఉపయోగించుకోవాలి ఒకవేళ ఏ ఆసుపత్రిలో అయినా ఆరోగ్య శ్రీ సేవలు వర్తించవని అంటే వెంటనే తమ దృష్టికి లేదా గ్రామానికి చెందిన నాయకుల దృష్టికి తీసుకువచ్చి తెలుపాలని అట్టి ఆసుపత్రులపై రాష్ట్ర ప్రభుత్వం చే చర్య తీసుకోబడును తెలిపారు ప్రతి బీద బడుగు వారికి ఆరోగ్యశ్రీ గొప్ప వరం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మాజీ దివంగత నేత కాంగ్రెస్ రైతు బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన గొప్ప పథకం అని తెలిపారు కావున ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపారు

# చెట్ల పెంపకం చేపట్టే కార్యక్రమం






-ఏక్ పెడ్ మాకే నామ్ ప్రారంభోత్సవం
-మదర్ నేచర్,ఎస్ బీఐ చెట్ల పెంపకం స్పెషల్ డ్రైవ్ ఆరంభం
-దేవ్‌నార్ ఫౌండేషన్‌కు మద్దతుపట్ల సీజేఎమ్ రాజేష్ కుమార్ హర్షం
-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ సీఎస్.సెట్టి సందర్శన
-హైదరాబాద్‌లో విజిలెన్స్ వర్క్‌షాప్ ప్రారంభోత్సవం
-బ్యాంక్ స్టాఫ్ కాలేజ్ అలాగే బ్రాంచ్‌కు ప్రేరణాత్మక చిరునామా

సెప్టెంబర్ 21,(ప్రజాజ్యోతి)

హైదరాబాద్, సికింద్రాబాద్ జోన్ల మేనేజర్లతో పారామిత్రుల రాణింపు హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్, దేవ్‌నార్ ఫౌండేషన్‌కు మద్దతు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సర్కిల్‌కు కేటాయించిన సీఎస్ఆర్ నిధులను ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, పారిశుధ్యం, మహిళలు, సీనియర్ సిటిజన్ల సాధికారత, యుద్ధ అనుభవజ్ఞుల సంక్షేమం జీవనోపాధి మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడం వంటి వాటిపై దృష్టి సారించడం ద్వారా అవసరమైన




వారికి సహాయం అందజేస్తున్నట్లు ఆయన ఉద్ఘాటించారు.డాక్టర్ ఎ. సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ,అగ్నిమాపక వ్యవస్థకు బ్యాంకు యొక్క మద్దతు వికలాంగ విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడంలో ఎస్ బీఐ కలిగి ఉన్న ఆందోళనను స్పష్టంగా సూచిస్తుంది. నిరుపేదలకులేడీస్ క్లబ్ సాయిసేవా సంఘం తరఫున శ్రీమతి శ్రీదేవి నిత్యావసర వస్తువులను అందించటంపట్లహర్షంవ్యక్తంచేశారు మిస్టర్ సీఎస్ సెట్టి సమక్షంలో, అగ్నిమాపక వ్యవస్థ మరియు రూఫ్‌టాప్ సోలార్ ఫోటోవోల్టాయిక్ సిస్టమ్‌ను ఇన్‌స్టాల్ కోసం దేవ్‌నార్ ఫౌండేషన్‌కు 51 లక్షలు విరాళం ఇవ్వటంసంతోషదాయక పరిణామం అని అన్నారు.

## మరోసారి గాంధీ చుట్టూ వివాదం

-మీటింగ్ నుంచి బీఆర్ఎస్ వాకౌట్!
-తొలిసారిగా సమావేశమైన తెలంగాణ ప్రజాపద్దుల కమిటీ
-బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వివాదం
-అర్హత లేని గాంధీకి పీఏసీ చైర్మన్ గా ఎలా నియమిస్తారు



ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణలో ఇవాళ తొలిసారిగా పీఏసీ సమావేశమైంది. అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు హాజరయ్యారు.సమావేశం ప్రారంభమైన కాసేపటికే బీఆర్ఎస్ నేతలు మంత్రులతో వాగ్వాదానికి దిగారు. అర్హత లేని గాంధీకి పీఏసీ చైర్మన్ గా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు నిరసనగా తాము సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 11 గంటల తర్వాత సమావేశమైన ప్రజాపద్దుల కమిటీ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబుతోపాటు సభ్యులైన ప్రశాంత్ రెడ్డి, రావూరి ప్రకాశ్ రెడ్డి, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గంగుల కమలాకర్, రాంరావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల,కూనంనేని సాంబశివరావు సహా ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, భానుప్రసాదరావు, జీవన్ రెడ్డి, ఎల్ రమణ హాజరయ్యారు. ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణం తీసుకున్నట్టు వెల్లడించారు.అసలు ఏమిటీ ఈ ప్రజాపద్దుల కమిటీ?రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరును, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కొన్ని కమిటీలు ఉంటాయి. వాటిలో ఒకటే ఈ ప్రజాపద్దుల కమిటీ. ఇందులో 9 మంది సభ్యులు ఉంటారు. ఇందులో ఛైర్మన్ పదవి మాత్రం ప్రతిపక్షంలో ఉన్న ప్రధాన పార్టీకి లభిస్తుంది. సభ్యుల సంఖ్య కూడా ఆయా పార్టీల సంఖ్యాబలం బట్టి కేటాయిస్తారు. ఇక్కడే వివాదం నెలకొంది. అధికారంగా కాంగ్రెస్ లో చేరిన వ్యక్తికి పీఏసీ ఛైర్మన్ ఇవ్వడం పై బీఆర్ఎస్ మండిపడింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలంతో పార్టీ మారిన వ్యక్తులను టార్గెట్ చేశారు. దీంతో రెండు రోజుల పాటు ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడిన విశయం తెలిసిందే.

## హైదరాబాద్‌లోశనివారం సాయంత్రం గంటకు పైగా కుండపోత వర్షం

-మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు
-అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడడంతో నాలాల వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.మాన్ హోల్స్ వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ మహానగరంలో వచ్చే రెండు గంటల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ,వాటర్ వర్క్స్,విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ,ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ఉండడంతో పాటు , ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులను అలర్ట్ చేశారు. హైదరాబాద్ లో భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. ప్రత్యేక బృందాలు అక్కడే ఉండి నీళ్ళు వెంటనే వెళ్ళేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కడైతే వర్షం కురిసి ఇబ్బందులు ఉన్నాయో ఆయా ప్రాంతాల్లో అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్య తీవ్రమైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షపాతం ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇక్కడ జీహెచ్ఎంసి బృందాలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

-సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి



స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బాపూజీ తపించారని, వారి స్ఫూర్తిని ప్రజా ప్రభుత్వం ఎప్పటికీ కొనసాగిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ తెలంగాణ కేబినెట్ పూర్తి కీలక నిర్ణయాలివే

**-ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం ఆలైన్మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు.**
**-3వేలకుపైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్**
**-ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులకు**
**-రూ. 4637 కోట్లు మంజూరు**



ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రాను బలోపేతం చేయడం, వాల్టా చట్టంతో పాటు హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, మెట్రో వాటర్ బోర్డుకు ఇప్పుడున్న అధికారాలను హైడ్రా కమిషనర్‌కు అప్పగించాలని నిర్ణయం. హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యూటేషన్ పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేసినట్లు మంత్రులు తెలిపారు. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం ఆలైన్మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవహరించనున్నారు. మనోహరాబాద్ లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. 3వేలకుపైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ 8 మెడికల్ కాలేజీల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం, 3 వేలకుపైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఏటూరు నాగారం ఫైర్ స్టేషన్ కు 34 మంది సిబ్బంది మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కోస్గి ఇంజినీరింగ్ కాలేజీ, హకీంపేట లో జూనియర్ కాలేజీల మంజూరు కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రులు వెల్లడించారు. రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీ ల పేర్ల మార్పునకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కోఠి మహిళా వర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు, తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, టెక్స్ టైల్ అండ్ హ్యాండ్లూమ్ వర్సిటీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు రేవంత్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులకు రూ. 4637 కోట్లు మంజూరు ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులకు రూ. 4637 కోట్లు మంజూరు చేయడంతో పాటు రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మరోవైపు, ఈ ఖరీఫ్ నుంచి ఎంఎస్పీకి అదనంగా రూ. 500 చెల్లించి సన్నాలు కొనుగోలు చేయాలని నిర్ణయం. ఈ ఖరీఫ్‌లో 1.43 లక్షల టన్నుల పంట వస్తుందని అంచనా వేశారు. ఇక, అక్టోబర్ నుంచి కొత్తగా తెల్ల రేషన్ కార్డుల జారీ చేయడంతో పాటు జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామని మంత్రులు వెల్లడించారు.

# కేంద్రంతో అటో ఇటో తేల్చుకుంటాం! ఆయన నోట చంద్రబాబు మాట

**-సీతారాం ఏచూరి సంతాప సభలో రేవంత్ రెడ్డి**
**-జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబళించాలని అనుకుంటున్నారు**
**-ఇలాంటి పరిస్థితుల్లో సీతారాం ఏచూరి లేకపోవడం తీరని లోటు**
**-ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం!**



ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

వన్ నేషన్- వన్ ఎలక్షన్ నిర్వహణ దిశగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి వడివడిగా అడుగులు వేస్తోంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి రంగం సిద్ధం చేసింది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్

ఎలక్షన్‌ను నిర్వహించబోతోన్నామనే సంకేతాలను పంపించింది. గతంలో ఈ జమిలి ఎన్నికలను నిర్వహించడానికి గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయడానికి ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ సిఫాసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీ ఇప్పటికే అందజేసిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది కూడా! పూర్తిస్థాయిలో చర్చ అనంతరం ఈ ప్రతిపాదనలను మంత్రివర్గం యధాతథంగా ఆమోదించింది. త్వరలో ఏర్పాటు కాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. 2027లో ఏ క్షణంలోనైనా జమిలి ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. కేంద్రంతో అటో ఇటో తేల్చుకుంటాం! ఆయన నోట చంద్రబాబు మాట. వన్ నేషన్- వన్ ఎలక్షన్ నిర్వహణ దిశగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి వడివడిగా అడుగులు వేస్తోంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడానికి రంగం సిద్ధం చేసింది. ఈ అయిదేళ్ల కాలంలోనే వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను నిర్వహించబోతోన్నామనే సంకేతాలను పంపించింది. గతంలో ఈ జమిలి ఎన్నికలను నిర్వహించడానికి గల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయడానికి ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ సిఫాసుల ఆధారంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీ ఇప్పటికే అందజేసిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది కూడా! పూర్తిస్థాయిలో చర్చ అనంతరం ఈ ప్రతిపాదనలను మంత్రివర్గం యధాతథంగా ఆమోదించింది. త్వరలో ఏర్పాటు కాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. 2027లో ఏ క్షణంలోనైనా జమిలి ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. దీనిపై తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్లకు వ్యతిరేకంగా మాట్లాడారు. దీన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దీన్ని అమలు చేయనివ్వబోమని తేల్చి చెప్పారు. ఇటీవలే కన్నుమూసిన సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఏచూరి తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. సీతారాం ఏచూరి మరణం. వామపక్షాలకు తీరని లోటని, జాతీయ రాజకీయాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని రగిలించారని పేర్కొన్నారు. ఏచూరి, ఎస్ జైపాల్ రెడ్డి వంటి జాతీయ స్థాయి నాయకులు దేశంలో ప్రజాస్వామ్యంలో బలోపేతం కావడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. తుది శ్వాస విడిచే వరకు ఏచూరి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, జీవితాంతం పేదల కోసం పోరాడారని చెప్పారు. ఆయన పార్థివదేహాన్ని ఆసుపత్రికి అందించాలన్న కుటుంబ సభ్యుల నిర్ణయం అభినందనీయమని చెప్పారు. యూపీఏ హయాంలో పేదల సంక్షేమానికి సంబంధించిన కీలక బిల్లులకు మద్దతివ్వడంలో సీతారాం చురుకైన పాత్ర పోషించారని రేవంత్ చెప్పారు. సీతారాంను ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ తన గురువుగా భావించారని గుర్తు చేశారు. క్లిష్ట సమయాల్లో దేశానికి దిశానిర్దేశం చేసే ఏచూరి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబళించాలని అనుకుంటున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో సీతారాం ఏచూరి లేకపోవడం తీరని లోటని రేవంత్ చెప్పారు. ఏచూరి చూపిన మార్గంలో నడుస్తామని, జమిలి ఎన్నికలను అడ్డుకుంటామని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని తేల్చి చెప్పారు.

# రానున్న మూడు రోజుల పాటు మరోసారి భారీ వర్షాలు

**-తెలంగాణలోని ఈ జిల్లాలకు భారీ వర్షాల అలర్ట్**
**-హైదరాబాద్ లో శుక్రవారం రాత్రి వరకు దంచికొట్టిన వాన**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురవనున్నాయి. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. వాగులు, వంకల సమీపంలో ఉన్న ప్రాంతాల్లోనివారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సెప్టెంబర్ 23న ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిజామాబాద్, నిర్మల్, కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్ లో శుక్రవారం రాత్రి వరకు దంచికొట్టిన వాన గ్రేటర్ హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. రాత్రి 11 గంటల వరకు సికింద్రాబాద్ బన్సీలాల్‌పేటలో అత్యధికంగా 7.43 సెం.మీ., చిలుకానగర్‌లో 6.60 సెం.మీ., గన్‌ఫౌండ్రిలో 6.58 సెం.మీ., నాంపల్లిలో 6.48 సెం.మీ., నాచారం, బేగంబజార్‌లో 5.98 సెం.మీ., జవహర్‌నగర్, ముషీరాబాద్ భోలక్‌పూర్‌లో 5.80 సెం.మీ., ఖైరతాబాద్‌లో 5.55 సెం.మీ., హిమాయత్‌నగర్ విఠల్‌వాడిలో 5.53 సెం.మీ మేర వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. కాగా శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్ నగరంలో ఎండ తీవ్రత కూడా ఎక్కువగానే ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 34.2 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 24.2 డిగ్రీలు, గాలిలో తేమ 68 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, బంగాళఖాతంలో ఏర్పడిన ఆవర్తనం రాగల 48 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉండటంతో దాని ప్రభావం వల్ల రాగల రెండు మూడు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.